




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 285 | శుక్రవారం 22 నవంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 285 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 22 FRIDAY NOVEMBER 2024 PAGES : 8 Rs :2-00


## విశాఖ కాలుష్యంపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు



అమరావతి:దేశంలోని కీలక నగరాలన్నీ కాలుష్యం బారిన పడుతున్నాయి. విశాఖలో సైతం కాలుష్య తీవ్రత పెరుగుతోంది. ఈ అంశంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖలో కాలుష్య నివారణకు చర్యలు తీసుకుంటామని పవన్ చెప్పారు. కాలుష్య నివారణపై పరిశ్రమల నిర్వాహకులతో మాట్లాడి సరైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పరిశ్రమలు వెదజల్లే కాలుష్యానికి కారణమైన బొగ్గు వాడకాన్ని తగ్గిస్తున్నామని పవన్ చెప్పారు. పలాసలో జీడిపప్పు తొక్క కాల్చడం ద్వారా పెద్ద ఎత్తున కాలుష్యం వెలువడేదని... ఇప్పుడు ఆ తొక్క ద్వారా ఆయిల్ సేకరించి ఆదాయాన్ని సమకూరుస్తున్నామని తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా విశాఖలో పరిశ్రమల అభివృద్ధి జరుగుతోందని... దీంతో విశాఖ కాలుష్యానికి దగ్గరయిందని పవన్ అన్నారు. గత ప్రభుత్వం కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. గాలి నాణ్యతను పెంచేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కాలుష్యం కారణంగా అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అన్నారు. కాలుష్యం లేని అభివృద్ధికి తాము కృషి చేస్తామని చెప్పారు.

## ఆడబిడ్డల జోలికొస్తే ఏం చేయాలో చేసి చూపిస్తాం: సీఎం చంద్రబాబు



అమరావతి: భవిష్యత్తులో ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే ఏం చేయాలో చేసి చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశమంతా అధ్యయనం చేసి మహిళల భద్రతకు చట్టాలు చేస్తామన్నారు.గురువారం శాసనసభలో సీఎం మాట్లాడుతూ.. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా లా అండ్ ఆర్డర్ ఉంటుందని స్పష్టం చేశారు."తల్లిని, చెల్లిని దూషించినా గత సీఎం పట్టించుకోలేదు. షర్మిలపై వర్రా రవీందర్‌రెడ్డి చేసిన పోస్టులు నా నోటితో నేను చెప్పలేను. వర్రా రవీందర్‌రెడ్డి చేసిన పోస్టులు నా నోటితో నేను చెప్పలేను. అసెంబ్లీలో ఉచ్చరించడానికి కూడా వీల్లేని విధంగా పోస్టులు పెట్టారు. వర్రా రవీందర్‌రెడ్డి పేరుతో వేరేవాళ్లు పోస్టులు పెట్టారని జగన్ అంటున్నారు. జగన్ ఇంకా అతన్ని ఎందుకు వెనకేసుకొస్తున్నారు. అవినాష్‌రెడ్డిపై కూడా కేసు పెట్టాలని షర్మిల చెబుతున్నారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రిపై కూడా అసభ్య పోస్టులు పెట్టారు. ఆడబిడ్డలపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టిస్తున్నారు. గత ప్రభుత్వం ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. అందులో వైకాపా వాళ్లనే ఉద్యోగు లుగా నియమించారు. వారిచేత అసభ్యంగా పోస్టు లు పెట్టించారు.గత ఐదేళ్లలో దేశంలో ఎక్కడ గం జాయి దొరికినా దాని మూలాలు ఏపీలోనే. గతంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే.. తెదేపా కార్యాలయంపై దాడి చేశారు. గతంలో గంజాయి నియంత్రణకు చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా.. దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది. గతంలో నాసిరకం మద్యం విక్రయిం చడం వల్ల గంజాయికి అలవాటుపడ్డారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లోకి కూడా గంజాయి, డ్రగ్స్ చేరాయి. అన్ని వ్యవస్థలను కంట్రోలు చేస్తాం కానీ, గంజాయి కట్టడి చేసేందుకు సమయం పడుతుందని ఎన్నికల ముందే చెప్పాను" అని చంద్రబాబు అన్నారు.

**ఇకపై భూ కబ్జాలకు పాల్పడితే జైలుకే..**

"ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా.. రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారు. సివిల్ జడ్జి అధికారాలన్నీ రెవెన్యూ ఉద్యోగులకు ఇచ్చారు. సీఎం అయ్యాక తొలి సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనే పెట్టాను. ఇకపై భూ కబ్జాలకు పాల్పడితే జైలుకే.. జాగ్రత్తగా ఉండాలి. భూమిని ఆక్రమిస్తే చట్ట ప్రకారం శిక్ష.. భూమి కూడా ఉండదు. నిందితులకు 6 నెలల్లో శిక్ష పడేలా చేస్తాం. శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే పెట్టుబడులు వస్తాయి. పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నాం.. తప్పు చేసినోళ్లను వదిలి పెట్టం. ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నాం. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వాళ్లను చట్టం ముందు దోషులుగా నిలబెడతాం. ఇష్టానుసారం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిరక్షిం చడమే ఈ ప్రభుత్వ లక్ష్యం" అని సీఎం స్పష్టం చేశారు

## కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు ఏపీ శాసనసభ ఏకగ్రీవ ఆమోదం



అమరావతి : కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. హైకోర్టు బెంచ్ పై సభలో పూర్తి స్థాయిలో చర్చించిన తర్వాత సభ్యులంతా ఏకగ్రీవ ంగా ఆమోదాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... కర్నూలు లో హైకోర్టు బెంచ్ పై నిన్ననే కేబినెట్ లో చర్చించి ఆమోదం తెలిపామని వెల్లడించారు. లోకాయుక్త, స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కూడా కర్నూలులోనే ఉంటా యని తెలిపారు. మూడు ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. మూడు రాజ ధానుల పేరుతో గత ప్రభు త్వం మూడు ముక్క లాట ఆడిందని చంద్రబాబు విమర్శి ంచారు. అమరావతి రాజధానికి విశాఖ, కర్నూలు వాసులు కూడా ఆమోదం తెలిపారని చెప్పారు. రాయల సీమకు అవకాశాలు కూడా ఎక్కువని... చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ఎయిర్ పోర్టులు రాయలసీమకు దగ్గరగా ఉంటాయని చంద్రబాబు తెలిపారు. పుట్టపర్తి, ఓర్వకల్లు, కడప, తిరుపతి నాలుగు ఎయిర్ పోర్టులు రాయలసీమలోనే ఉన్నాయని చెప్పారు.

## విద్యార్థులపై ప్రయోగాలు వద్దు: మంత్రి నారా లోకేశ్



అమరావతి: విద్యార్థులపై ప్రయోగాలు చేయకుండా, ప్రయోజకులుగా తీర్చిదిద్దేలా విద్యావ్యవస్థలో సంస్కరణలు ఉండాలని విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో లోకేశ్ ఇవాళ తన చాంబర్‌లో సమావేశమయ్యారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను కేంద్రంగా చేసుకుని విద్యావ్యవస్థలో సాంకేతికతను ఉపయోగించి సత్ఫలితాలు సాధించే ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేసి, తదనుగుణంగా పాఠ్యప్రణాళిక, బోధన ఉండేలా %ూ్ఘూ% ద్వారా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాలు-నైపుణ్యాలు, విద్యాశాఖ ప్రగతి, అందిస్తున్న సౌకర్యాలు వంటివన్నీ ప్రత్యేక డాష్‌బోర్డు రూపొందించి పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఫలితాలను మెరుగుపర చడం ద్వారా అడ్మిషన్లను పెంచడం లక్ష్యం అని పేర్కొన్నారు. ఇక, ఉపాధ్యాయుల బదిలీలలో ఎటువ ంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా చేసేందుకు, ఒక యాప్‌ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విద్యా విధానాలను రాష్ట్రంతో పంచుకో వాలని కోరుతూనే, ఏపీలో సత్ఫలితాలు ఇస్తున్న ఉత్తమ విధానాలు ప్రపంచబ్యాంకు ముందు ఉంచు తామని ప్రతిపాదించారు. ఈ సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య డైరెక్టర్ విజయ రామరాజు, సమగ్రశిక్షా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీ పీఏసీ చైర్మన్‌గా జనసేన ఎమ్మెల్యే రామాంజనేయులు!

అమరావతి: ఏపీ పీఏసీ (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ) చైర్మన్ గా ఎవరు? అంటూ జరుగుతున్న ప్రచారానికి తెరపడింది. జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పీఏసీ చైర్మన్ గా ఎన్నికవడం లాంఛనమేనని తెలుస్తోంది. పీఏసీ చైర్మన్ పదవికి టీడీపీ తరఫున శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట ఎమ్మెల్యే), బీవీ జయ నాగేశ్వరరెడ్డి (ఎమ్మిగనూరు ఎమ్మెల్యే), అరిమిల్లి రాధాకృష్ణ (తణుకు ఎమ్మెల్యే), అశోక్ రెడ్డి (గిద్దలూరు ఎమ్మెల్యే), బూర్ల రామాంజనేయులు (పత్తిపాడు ఎమ్మెల్యే), నక్కా ఆనంద్ బాబు (వేమూరు ఎమ్మెల్యే), కోళ్ల లలితకుమారి (ఎస్.కోట) నామినేషన్ దాఖలు చేయగా... జనసేన నుంచి పులపర్తి రామాంజనేయులు ఒక్కరే బరిలో దిగారు. బీజేపీ నుంచి విష్ణుకుమార్ రాజు నామినేషన్ వేయగా... బలం లేదని తెలిసీ వైసీపీ నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ వేశారు. వైసీపీకి అసెంబ్లీలో బలం లేకపోవడంతో.... పీఏసీ చైర్మన్ పదవి కూటమి అభ్యర్థినే వరించనుంది. దీనిపై అసెంబ్లీ స్పీకర్ అధికారిక ప్రకటన చేయనున్నారు.

## కాగ్ అధిపతిగా తెలుగు అధికారి సంజయ్‌మూర్తి ప్రమాణస్వీకారం



దిల్లీ: ప్రతిష్ఠాత్మక భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొండ్రు సంజయ్‌మూర్తి చేపట్టారు. కాగ్ అధిపతిగా గురువారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. అమలాపురం మాజీ ఎంపీ కేఎస్‌ఆర్ మూర్తి కుమారుడు సంజయ్‌మూర్తి. 1964 డిసెంబరు 24న జన్మించిన ఆయన.. మెకానికల్ విభాగంలో ఇంజినీరింగ్ చదివారు. 1989లో ఐఏఎస్ అధికారిగా హిమాచల్‌ప్రదేశ్ కేడర్‌కు ఎంపికై, ఆ తర్వాత కేంద్ర అధికారిగా హిమాచల్‌ప్రదేశ్ కేడర్‌కు ఎంపికై, ఆ తర్వాత కేంద్ర సర్వీసుల్లో పనిచేశారు. 2021 సెప్టెంబరు నుంచి జాతీయ ఉన్నత విద్యా కార్యదర్శిగా పనిచేస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం అమలులో క్రియాశీలక పాత్ర పోషించారు.ఐఏఎస్ అధికారిగా వచ్చే నెలలో ఉద్యోగ విరమణ చేయాల్సిఉండగా, సంజయ్ సేవలను గుర్తించిన కేంద్రం ఈ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ స్థానంలో నియమితులైనవారు గరిష్ఠంగా ఆరేళ్లు కానీ, 65 ఏళ్ల వయసు వరకు కానీ కొనసాగడానికి వీలుంది. సంజయ్‌మూర్తి తండ్రి కేఎస్‌ఆర్ మూర్తి 1996లో కాంగ్రెస్ తరఫున అమలాపురం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. అంతకుముందు ఆయన కూడా ఐఏఎస్ అధికారిగా కేంద్ర ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయిలో సేవలందించారు. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ పదవి చేపట్టిన తొలి తెలుగు వ్యక్తిగా సంజయ్‌మూర్తి అరుదైన ఘనత సాధించారు.

## కసబ్‌కు కూడా న్యాయంగా అవకాశమిచ్చాం..' యాసిన్ మాలిక్ కేసులో సుప్రీం వ్యాఖ్య



దిల్లీ: వేర్పాటువాది యాసిన్ మాలిక్‌ను కోర్టులో వ్యక్తిగతంగా హాజరుపర్చాలన్న ఆదేశాల మేరకు సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. మన దేశంలో ఉగ్రవాది అజ్మల్ కసబ్ కేసు విచారణ కూడా న్యాయబద్ధంగానే జరిగిందని గుర్తుచేసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్రాస్ ఎగ్జామినేషన్ ఎలా చేయగలమని ప్రశ్నించింది.1990లో శ్రీనగర్ శివారులో నలుగురు ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది హత్య కేసు, 1989లో రుబయా సయీద్ (అప్పటి హోం మంత్రి ముఫ్తీ మహమ్మద్ సయీద్ కుమార్తె) కిడ్నాప్ కేసులో వేర్పాటువాది యాసిన్ మాలిక్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసుల విచారణ కు మాలిక్ వ్యక్తిగతంగా హాజరుకావాలని జమ్మూ కోర్టు గతంలో ఆదేశించింది. అయితే, ఈ ఆదేశా లను సవాల్ చేస్తూ సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.దీనిపై గతంలో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం జమ్మూ కోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. తాజాగా గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపి స్తూ.. "భద్రతా కారణాల రీత్యా మాలి క్‌ను జమ్మూకు తీసుకెళ్లలేం. సాక్ష్యుల భద్రత కూడా మాకు ముఖ్యమే. గతంలో ఓ సాక్షిని హత్య చేశారు. లాయర్‌ను పెట్టుకోకుండా మాలిక్ ట్రిక్స్ ఉపయోగిస్తున్నాడు. అతడు సాధారణ క్రిమినల్ కాదు. లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌తో అతడికి సంబంధాలున్నాయి. గతంలో చాలాసార్లు సయీద్‌ను కలిసేందుకు పాక్‌కు వెళ్లాడు. ఇలాంటి కేసుల్లో మేం కేవలం పుస్తకాల్లో ఉన్నట్లు చేయలేం" అని పేర్కొన్నారు.దీనికి ధర్మాసనం బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "కోర్టుకు తీసుకెళ్లకపోతే వీడియో కాన్ఫరెన్స్‌లో క్రాస్ ఎగ్జామినేషన్ ఎలా చేయగలం? జమ్మూలో ఇంటర్నెట్ సదుపాయం అంతంతమాత్రంగానే ఉంటుంది. మన దేశంలో ఉగ్రవాది అజ్మల్ కసబ్‌కు కూడా పారదర్శక విచారణ ఎదుర్కొనేలా అవకా శాలు కల్పించాం" అని వ్యాఖ్యానించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను వచ్చే గురువారానికి వాయిదా వేసింది.ఉగ్రవాదులకు నిధులు సమ కూర్చిన కేసులో యాసిన్ మాలిక్‌కు జీవితఖైదు పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అతడు తిహాడ్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. గతేడాది జులైలో అతడు ఉన్నట్టుండి సుప్రీంకోర్టులో కన్పించడం సంచలనంగా మారింది. ఎలాంటి ఆదేశాలు లేనప్పటికీ యాసిన్ మాలిక్‌ను కోర్టుకు తీసుకురావడంపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. దీనిపై అప్పట్లో పలువురు తిహాడ్ జైలు అధికారులపై వేటు కూడా పడింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## మార్పు కోసం...

శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార స్సనాయకే సోమవారం కొత్తమంత్రివర్గాన్ని నియమించారు. ప్రధానిగా హరిణి అమరసూర్యను కొనసాగించి, రక్షణ, ఆర్థికం వంటి కొన్ని కీలకమైన శాఖలు తన వద్దే ఉంచుకున్నారు. ఇరవైఒక్కమందితో కూడిన చిన్న మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడమంటే, ఖర్చులు తగ్గిస్తానని ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమేనని, ముప్ఫైమం మంత్రులతో దేశాన్ని ఏలగగే అవకాశం ఉండికూడా, ఆయన ఈ సంఖ్యకే పరిమితం కావడం లంక ఆర్థికస్థితిపట్ల ఆయనకున్న భయాన్ని తెలియచేస్తోందని ఆయన పార్టీ జేవీపీ చెప్పుకుంటోంది. మంత్రివర్గంలో కొత్తమొఖాలు అనేకం. ముఖ్యంగా ఐదుగురు ప్రొఫెసర్లకు పదవులు దక్కడం విశేషం. మత్స్యశాఖమంత్రి రామంగం తమిళంలో ప్రమాణస్వీకారం చేసి, అధ్యక్షులవారు మైనారిటీలకూ సముచిత ప్రాతినిథ్యం కల్పించారని గుర్తుచేశారు. మహిళాశిశు సంక్షేమశాఖ కూడా తమిళమూలాలున్న ఓ మహిళకు దక్కింది. అనురకుమారను తమ అధ్యక్షుడుగా ఇటీవలే ఎన్నుకున్న శ్రీలంక ప్రజలు రెండునెలల్లోనే జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో సైతం తిరుగులేని మెజారిటీని కట్టబెట్టిన విషయం తెలిసిందే.నినిఝూటీచీ% ఛానల్ ఫాలో అవ్వండినినిపతనావస్థలో ఉన్న దేశాన్ని స్సనాయకే తిరిగి నిలబెట్టగలడన్న నమ్మకం ప్రజల్లో ఉం. నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పీపీ) అలయెన్స్‌కు జనం తిరుగులేని బలాన్ని ఇచ్చారు. కేవలం ముగ్గురు ఎంపీలున్న ఆయన ఇప్పుడు మూడువంతులు దాటిన మెజారిటీతో దేశాన్ని ఏలబోతున్నారు. 220 స్థానాలున్న సభలో ఆయన కూటమికి 160 కట్టబెట్టి, ప్రజలు అవధులు లేని అధికారాలు ఇచ్చారు. ప్రస్తుత ఎన్నికల విధానాన్ని రూపొందించుకున్న 1978 తరువాత, ఒక సంకీర్ణం ఇంతటి ఘనంగా నెగ్గుకురావడం ఎన్నడూ లేదు. మతాలు, జాతుల పరంగా చీలిపోయి, ముస్లింలు, తమిళులు, సింహాళీయుల మధ్య అవిశ్వాసం అధికంగా ఉండే లంక సమాజం ఈ ఎన్నికల్లో అద్భుతమైన ఐక్యతను ప్రదర్శించిం. అటు తమిళులు, ఇటు ముస్లింలు కూడా దిస్సనాయకే నాయకత్వం వహిస్తున్న ఒక సింహాళపార్టీని, దాని కూటమిని ఇంతగా నమ్మడం ఆశ్చర్యం. అన్ని రకాల వివక్షలనూ, విభేదాలను పక్కనబెట్టి దేశప్రజలంతా ఒక్కటై తనకు బ్రహ్మరథం పడతారని దిస్సనాయకే కూడా ఊహించివుండరు. తమిళుల కంచుకోటలను సైతం ఆయన బద్దలు కొట్టి, సంప్రదాయ తమిళపార్టీలను మట్టికరిపించిన తొలి సింహాళపార్టీగా చరిత్ర సృష్టించారు.నినిలంక తమిళులు స్సనాయకేను ఇంతగా విశ్వసిస్తుంటే, వైగో మాత్రం ఈ పరిణామం వారికి తీవ్రమైన నష్టంచేస్తుందని, భారతప్రభుత్వం వెంటనే దిస్సనాయకే మీద ఒత్తిడితెచ్చి తమిళుల ప్రయోజనాలను పరిరక్షించాలని అంటున్నారు. దశాబ్దాల నాటి జనతావిముక్తి పెరుమన ప్రవర్తనను గమనించినప్పుడు సింహాళ జాత్యహంకార పార్టీగా అ ఎన్నడూ తన తమిళవ్యతిరేకను దాచుకోలేదు, వారికి దక్కవలసిన అధికారాలూ ప్రయోజనాలూ దక్కనివ్వలేదు. భారత్%-%లంక ఒప్పందాన్ని అది తీవ్రంగా వ్యతిరేకించిం, తమిళులను ఊచకోతలను సమర్థించిం, వారికి ఏ విధమైన హక్కులూ ఉండకూడదని పోరాడిం. కానీ, ఇటీవల ఆ పార్టీ వైఖరిలోనూ, నాయకత్వంలోనూ మార్పువచ్చిం. స్సనాయకేను మార్క్సిస్టు అనేకంటే, ఆచరణవా అనడం సముచితమని విశ్లేషకుల అభిప్రాయం. విమర్శకులు మాత్రం అవకాశవాది అంటారు.నినినిదేశం అన్ని విధాలుగా దెబ్బతినివున్న స్థితిలో ప్రజలు దశాబ్దాలుగా రాజకీయాల్లో పాతుకుపోయి ఉన్న రాజపక్సేలు, విక్రమసింఘేలు, ప్రేమదాసలను ఏ మాత్రం విశ్వసించలేదని, వారిని అవమానకరంగా తరిమికొట్టారని ఈ ఫలితాలు తెలియచేస్తున్నాయి. రాజపక్సేలకు వ్యతిరేకంగా రెండేళ్లక్రితం సాగిన ప్రజాఉద్యమం (అరగాలయ)లో ఇప్పటి ఎన్‌పిపి భాగస్వామ్య పక్షాలు కీలకభూమిక నిర్వహించిన విషయం తెలిసిందే. ఒక సమూలమైన మార్పు, కొత్త రాజకీయ సంస్కృతికి హామీ పడుతూ సాగిన ఈ ఉద్యమం తమిళులను, ముస్లింలను దగ్గరకు తీసుకుం, వారిలో విశ్వాసాన్ని నెలకొల్పిం. లంకప్రజలు ఇప్పుడు ఎన్నడూ లేనంత సంఘటితంగా ఉన్నారు. శ్రీలంకను ఒడ్డునపడేయడానికి స్సనాయకేకు విస్తృతమైన అధికారాలు ఇచ్చారు. అప్పుల ఊబిలో మునిగి, ప్రధానంగా చైనా కబంధహస్తాల్లో చిక్కుకొనివున్న లంకను కాపాడాల్సిన బాధ్యత ఆయనమీద ఉం. తమిళులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, భారత్‌తో సత్సంబంధాలు నెలకొల్పుకోవడం ఆయనకు మరింత అవసరం.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి దీక్ష ముగించుకొని ఇరుముడి కట్టుకొని శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాములు



రామసముద్రం నవంబర్ 21 రాయల్ జర్నలిజం.: రామసముద్రం మండలం లోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె, మట్లవారిపల్లె గ్రామ అయ్యప్ప మాలధరించిన స్వాములు శబరిమలైకు బయలుదేరారు. 41 మండల దీక్ష చేసి స్వామి దర్శనం కోసం బయలుదేరారు. వీరికి గురుస్వామి రెడ్డెప్ప స్వామి అయ్యప్ప స్వాములకు నియమ నిష్టలతో ఇరుముడి కట్టి సుమారు 40 మంది వరకు స్వామి దర్శనం కోసం బయలుదేరారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి రెడ్డెప్ప, కృపాకర, రమేష్,విఆర్ఏ రమేష్,అనిల్ అరవింద్ ,తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

### రూ.24 లక్షల విలువ గల 17 కేజీల వెండి,130 గ్రాములు బంగారు ఆభరణాలు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్

రాయల్ జర్నలిజం, రాయచోటి , నవంబర్ 21: అన్నమయ్య జిల్లా పరిధిలోని సుండుపల్లె మండల కేంద్రంలో మూడు చోట్ల చోరీలకు పాల్పడిన ఇరువురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 24 లక్షల విలువ గల 17 కేజీల వెండి 130 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరు పెట్టినట్లు రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్ తెలియజేశారు. గురువారం అయన రాయచోటి పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ లో మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ కడప జిల్లా అట్లూరు మండలం చలం గారి పల్లికి చెందిన ప్రస్తుతం బద్వేల్ పట్టణంలోని గుంతపల్లి లో నివాసం ఉంటున్న బొమ్మల వెంకటసుబ్బయ్య, అతని స్నేహితుడు రాజంపేట మండలం అత్తిరాల గ్రామం గ్రామానికి చెందిన ప్రస్తుతం కడప నగరంలోని జగనన్న కాలనీ తిలక్ నగర్ లో నివాసం ఉంటున్న గొర్ల కుమార్ అలియాస్ అమర్ రాజ్ కుమార్ లు ఇరువురు కలిసి ఏడాది గత ఆగస్టు నెల 18 వ తేదీ రాత్రి సుండుపల్లి మండల కేంద్రంలో కెనరా బ్యాంకు వెనుక వైపున సాయి నగర్,పద్మరాజు నగర్ లో రెండు చోట్ల చోరీకి పాల్పడ్డారని,అలాగే అదే నెల 31 వ తేదీ రాత్రి సుండుపల్లి బస్టాండు సమీపంలో గల ఆర్ఎస్



జ్యువెలరీ షాప్ లో చోరీ చేయగా బాధితుల ఫిర్యాదు మేరకు ఈ చోరీల ఘటనపై సుండుపల్లె పోలీసులు కేసు నమోదు చేశారన్నారు.ఈ చోరీ కేసులపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టిన రాయచోటి రూరల్ పోలీసులు ముద్దాయిలు ఇదివరకే పలు చోరీ కేసుల్లో సిద్ధవటం పోలీసులు అరెస్టు చేసి ఉండగా రాయచోటి రూరల్ పోలీసుల అభ్యర్థన మేరకు రాయచోటి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్ పర్యవేక్షణలో రాయచోటి రూరల్ సిఐ వరప్రసాద్,అన్నమయ్య సిసిఎస్ సిఐ చంద్రశేఖర్,ఎస్సై రామకృష్ణ రెడ్డి,సుండుపల్లి ఎస్సై శ్రీనివాసులు ముద్దాయిలను పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించగా సుండుపల్లి మండల కేంద్రంలో మూడు చోట్ల చోరీ చేసిన బంగారం వెండి ఆభరణాలను రాయచోటి సుండుపల్లి మార్గంలోని రాచమల్ల పల్లెకు సమీపంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా అటవీ ప్రాంతంలో చోరీ సొమ్మును పాతిపెట్టినట్లు నేరం ఒప్పుకున్నట్లు డీఎస్పీ తెలియజేశారు.ఈ మేరకు వారి వద్ద నుండి రూ.24 లక్షలు విలువగల 17 కేజీల వెండి 130 గ్రాములు బంగారు నగలను స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పెట్టినట్లు ఆయన వివరించారు.తక్కువ సమయంలో చోరీ కేసును చేదించడంలో ప్రత్యేక చొరవ చూపిన రాయచోటి రూరల్ వరప్రసాద్, సి సి ఎస్ సిఐ చంద్రశేఖర్,సుండుపల్లె ఎస్సై శ్రీనివాసులు,సిసిఎస్ ఎస్ఐ రామకృష్ణారెడ్డి,సిబ్బందిని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అభినందించారు.

## కురిజల గ్రామం లో సర్వే రాళ్ళపై మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పేరు తొలగింపు



రామసముద్రం.నవంబర్21 రాయల్ జర్నలిజం:వైసీపీ ప్రభుత్వం లో మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన భూమి హద్దులకు నాటిన సర్వే రాళ్ల పై ఉన్న జగన్ మోహన్ రెడ్డి పేరును తొలగించే కార్యక్రమాన్ని కురిజల గ్రామం లో మండల సర్వేయర్ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.రాళ్లపై ఉన్న మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పేరును తొలగించేందుకు ప్రభుత్వ%శీ% పరికరాలను రెవిన్యూ సిబ్బంది కి పంపిణీ చేసింది.పూర్తి గా మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ నాగరాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల పనివేళల పెంపు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలి ప్రభుత్వం

రామసముద్రం.నవంబర్ 21 రాయల్ జర్నలిజం: ఉన్నత పాఠశాలల్లో పనివేళల పెంపు నిర్ణయ ఉత్తర్వులను ప్రభుత్వం ఉపసంహరించాలని చెంబకూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఈరోజు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెంబ కూరు ఉన్నత పాఠశాల ఆవరణంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఈ రోజు ఉపాధ్యాయులు నినాదాలు చేస్తూ తమ నిరసన తెలియజేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలను కొనసాగించడం సబబు కాదని తెలిపారు . విద్యార్థులు పాఠశాల నుంచి దాదాపు 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఇంటికి చేరుకోవాల్సి ఉన్నందున ఈ ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేయాలని



కోరారు.గతంలో ఉన్నట్లే సమయపాలన పాటించాలని తెలిపారు. అధికారులు విద్యార్థుల , వారి తల్లిదండ్రుల మనోభావాలను అర్థం చేసుకొని పనివేళల పెంపు ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవి ప్రకాష్ ,సయ్యద్ బేగ్ వెంకటాచలపతి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 8ఎర్రచందనం దుంగలు స్వాధీనం



రాయల్ జర్నలిజం,రాజంపేట నవంబర్ 21,రాజంపేట సమీపంలోని ఎస్ఆర్ పాలెం సెక్షన్ లో ఎనిమిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు ముద్దాయిలను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశంలో కడప సబ్ కంట్రోల్ లోని ఆర్ఐ ఎం చిరంజీవులకు చెందిన ఆర్ఎస్ఐ పి.నరేష్ టీమ్, ఎఫ్ బీఓ జి.కిరణ్ కుమార్ తో కలసి అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని ఎస్ఆర్ పాలెం సెక్షన్ లో కూంబింగ్ చేపట్టారు. రోళ్లమడుగు బీట్ వద్ద ఎర్రచం దనం దుంగలను మోసుకుని వస్తున్న వారిని చుట్టుముట్టారు. వారిలో కొందరు పారిపోగా ఇద్దరు పట్టుబడ్డారు. వారిని తమిళనాడుకు చెందిన వారుగా గుర్తించారు. వారి నుంచి 8ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా, సిఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ అఫ్ రాయచోటి టౌన్ అధ్వర్యంలో బహుమతులు అందజేత




రాయల్ జర్నలిజం రాయచోటి నవంబర్ 21,57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పట్టణంలోని డైట్ కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి స్వామి గారి ఆర్థిక సాయంతో అందజేయడం జరిగిందని జోన్ ఛైర్మన్ లయన్ షేక్. మహమ్మద్ తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన అన్నమయ్య జిల్లా విద్యాధికారి కె.సుబ్ర హ్మణ్యం ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి లు మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు సందర్భంగా డైట్ కళాశాలలో నిర్వహించిన ము గ్గుల పోటీలు మరియు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులను అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను ఉప యోగించుకోవాలని తెలిపారు. అనంతరం దాత అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి స్వామి మాట్లాడుతూ నా వంతుగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్మన్ లయన్ షేక్ మహమ్మద్, డిస్టిక్ ఛైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర స్వామి, డైట్ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, లెక్చరర్స్ శివ భాస్కర్, రెడ్డప్ప రెడ్డి, నాగరాజా, అసదుల్లా, రెడ్డయ్య, జై భరత్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కాకుమాను పోలీస్ స్టేషన్లో తనిఖీ చేసిన ఉన్నతాధికారి



రాయల్ జర్నలిజం (కాకుమాను) మండల కేంద్రం కాకుమాను పోలీస్ స్టేషన్ ను గుంటూరు సౌత్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అయిన మల్లికార్జున రావు వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం కాకుమాను పోలీస్ స్టేషన్ ను ఇన్స్పెక్షన్ చేసి స్టేషన్ లో ఉన్న అన్ని రికార్డ్ ని తనిఖీ చేసి మండలంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలియచేసినారు. కాకుమాను మరియు పెదనందిపాడు గ్రామ సచివాలయ మహిళా పోలీసులతో మీటింగ్ నిర్వహించి మండలం లో మహిళలపై ఎటువంటి నేరాలు జరగకుండా చూసుకోవాలని, గ్రామ పెద్దలసహకారంతో కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# మత్స్యకారుల కోసం..!

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి : ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి






ఒంగోలు, :మత్స్యకారుల సంక్షేమంతో పాటు వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత,రాష్ట్ర పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమంతో పాటు వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్య దినోత్సవం 2024 సందర్భంగా మత్స్యకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయుటకు రూ.392.45 కోట్లుతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు వలన ఈ ప్రాంత మత్స్యకార గ్రామాలు అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. చేపల ఉత్పత్తిలో మొత్తం దేశంలోనే 29.1 శాతం వాటాతో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, రాష్ట్రంలో ప్రకాశం జిల్లా ముందు ఉందన్నారు. ఇతర రాష్ట్రాలకు మత్స్యకారుల వలసలను నివారించేందుకు అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒంగోలు నగరంలో మత్స్యకార భవనం నకు గతంలో 25 లక్షల రూపాయలు ఎంపి గ్రాంటు కింద ఇవ్వడం జరిగిందని, భవన నిర్మాణం చేపట్టనందున ఆ నిధులు అట్లే వున్నాయని, భవన నిర్మాణం చేపట్టితే ఆ నిధులను రెన్యువల్ చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మత్స్యకారులందరికీ శుభాకాంక్షలు తెలుపారు. ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల సమయంలో పిలిచిన వెంటనే 35 బోట్లతో, 75 మంది మత్స్యకారులు విజయవాడకు వెళ్లి వారం రోజుల పాటు వరద సహాయక చర్యల్లో పాల్గొనటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. తమిళనాడు రాష్ట్రం నుండి వస్తున్న సోనా బోట్ల సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. తుఫాన్ మరియు వరదల సమయంలో మత్స్యకారులను ఏవిధంగా ఆదుకోవాలన్న విషయంపై చర్చిండం జరుగుచున్నదన్నారు. స్వర్ణాంధ్రప్2047 లక్షసాధనలో ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ రంగాలను వృద్ధి ఇంజిన్లలో ఒకటిగా గుర్తించబడిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, వారు ఆర్థికంగా వృద్ధి చెందేలా జిల్లా యంత్రాంగం అన్నీ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొత్తపట్నం, పాకాల బీచ్ లను అభివృద్ధి చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మత్స్యకార కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు సూచించారు. రాష్ట్ర పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ, ప్రపంచ జనాభాకు మత్స్య ఆహారాన్ని అందిస్తున్న మత్స్యకారుల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుచున్నదన్నారు. బీచ్ క్యారిడార్ కింద బీచ్ లను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర పర్యటకాభివృద్ధి సంస్థ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. బీచ్ ల అభివృద్ధి వలన ఆ ప్రాంత మత్స్యకార గ్రామాలు అభివృద్ధి చెందడం జరుగుతుందని తెలిపారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో రైతులు ఎ విధంగా నష్టపోతున్నారో, అదే విధంగా ఆక్వా రైతులు కూడా నష్టపోవడం జరుగుచున్నారని, వీరిని అన్నీ విధాల ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారికీ అవసరమైన బోట్లు, ఇంజన్లు, వలలు తదితర సామాగ్రి సబ్సిడీతో అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులు మాట్లాడుతూ, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ప్రస్తావించారు. తొలుత జిల్లా మత్స్య శాఖాధికారి చంద్రశేఖర్ రెడ్డి మత్స్య శాఖ తరపున మత్స్యకారుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, మత్స్యకారులు తీసుకువచ్చిన పలు సమస్యలను వివరించారు. ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల సమయంలో వరద సహాయక చర్యల్లో పాల్గొన్న పలువురు మత్స్యకారులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.





# కసబ్‌కు కూడా న్యాయంగా అవకాశమిచ్చాం..' యాసిన్ మాలిక్ కేసులో సుప్రీం వ్యాఖ్య

దిల్లీ: :వేర్పాటువాది యాసిన్ మాలిక్‌ను కోర్టులో వ్యక్తిగతంగా హాజరుపర్చాలన్న ఆదేశాల మేరకు సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. మన దేశంలో ఉగ్రవాది అజ్మల్ కసబ్ కేసు విచారణ కూడా న్యాయబద్ధంగానే జరిగిందని గుర్తుచేసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్రాస్ ఎగ్జామినేషన్ ఎలా చేయగలమని ప్రశ్నించింది.1990లో శ్రీనగర్ శివారులో నలుగురు ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది హత్య కేసు, 1989లో రుబయా సయీద్ (అప్పటి హోం మంత్రి ముఫ్తీ మహమ్మద్ సయీద్ కుమార్తె) కిడ్నాప్ కేసులో వేర్పాటువాది యాసిన్ మాలిక్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసుల విచారణ కు మాలిక్ వ్యక్తిగతంగా హాజరుకావాలని జమ్మూ కోర్టు గతంలో ఆదేశించింది. అయితే, ఈ ఆదేశా లను సవాల్ చేస్తూ సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిం ది.దీనిపై గతంలో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం జమ్మూ కోర్టు ఉత్తర్వులపై స్టే విధిం చింది. తాజాగా గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈసందర్భంగా సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపి స్తూ.. "భద్రతా కారణాల రీత్యా మాలి క్‌ను జమ్మూకు తీసుకెళ్లలేం. సాక్ష్యుల భద్రత కూడా మాకు ముఖ్యమే. గతం లో ఓ సాక్షిని హత్య చేశారు. లాయ ర్‌ను పెట్టుకోకుండా మాలిక్ ట్రిక్స్ ఉపయో గిస్తున్నాడు. అతడు సాధారణ క్రిమినల్ కాదు. లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్‌తో అతడికి సంబంధాలున్నాయి. గతంలో చాలాసార్లు సయీ ద్‌ను కలిసేందుకు పాక్‌కు వెళ్లాడు. ఇలాంటి కేసుల్లో మేం కేవలం పుస్తకాల్లో ఉన్నట్లు చేయలేం" అని పేర్కొన్నారు.దీనికి ధర్మాసనం బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "కోర్టుకు తీసుకెళ్లకపోతే వీడియో కాన్ఫరెన్స్‌లో క్రాస్ ఎగ్జామినేషన్ ఎలా చేయగలం? జమ్మూలో ఇంటర్నెట్ సదుపాయం అంతంతమాత్రంగానే ఉంటుంది. మన దేశంలో ఉగ్రవాది అజ్మల్ కసబ్‌కు కూడా పారదర్శక విచారణ ఎదుర్కొనేలా అవకా శాలు కల్పించాం" అని వ్యాఖ్యానించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను వచ్చే గురువారానికి వాయిదా వేసింది.ఉగ్రవాదులకు నిధులు సమ కూర్చిన కేసులో యాసిన్ మాలిక్‌కు జీవితఖైదు పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం లఅతడు తిహాడ్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. గతేడాది జులైలో అతడు ఉన్నట్టుండి సుప్రీంకోర్టులో కన్పించడం సంచల నంగా మారింది. ఎలాంటి ఆదేశాలు లేనప్పటికీ యాసిన్ మాలిక్‌ను కోర్టుకు తీసుకురావడంపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. దీనిపై అప్పట్లో పలువురు తిహాడ్ జైలు అధికారులపై వేటు కూడా పడింది.

# "తిరుమలను మోడల్ టౌన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం"

## టీటీడీ ఈవో వెల్లడి



తిరుమల:తిరుమలను పక్కా ప్రణాళికతో కూడిన మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని టీటీడీ ఈవో జే. శ్యామలరావు తెలిపారు. తిరుపతిలోని పరిపాలన భవనంలోని మీటింగ్ హాల్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హిందూ ధార్మిక కేంద్రమైన తిరుమలను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా డిజైన్లు రూపొందించాలన్నారు. ఇందుకోసం విజన్ డాక్యుమెంట్ తక్షణావసరం అని, టీటీడీకి అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ టౌన్ ప్లానింగ్ వింగ్‌ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.తిరుమలలో పాదచారులకు అనుకూలంగా ఫుట్‌పాత్‌లను మార్చడంతోపాటు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు అవసరమైన నిర్మాణాలు, స్మార్ట్ పార్కింగ్ సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కొన్ని పాత కాటేజీలతో పాటు బాలాజీ ఆర్టీసీ బస్టాండ్‌ను కూడా కొత్తగా నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. రాబోయే 25 సంవత్సరాల భవిష్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని డాక్యుమెంట్ను రూపొందించి దాని ప్రకారం మౌళిక సదుపాయాలు రూపొందించే ఆలోచన ఉందన్నారు. ఇందుకు టౌన్ ప్లానింగ్ లో నిపుణులైన రిటైర్డ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌ను సలహాదారుగా నియమించామన్నారు.తిరుమలలో మరింతగా ఆధ్యాత్మికత వాతావరణం ఉండేలా ప్రస్తుతం ఉన్న కాటేజీలకు 150 పేర్లు పెట్టి, వాటినే కాటేజీ దాతలు ఎంపిక చేసుకుని పేర్లను మార్చేలా టిటిడి బోర్డు నిర్ణయం తీసుకుందన్నారు. తిరుమలలో పేరుకుపోయిన వ్యర్థాలను కూడా వచ్చే రెండు, మూడు నెలల్లో తొలగిస్తామని ఈవో తెలిపారు. తిరుమలలో మరింతగా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా చూడడమే టీటీడీ అంతిమ లక్ష్యం" అని ఆయన తెలిపారు.

# మత్స్యకారులకు అన్ని విధాల చేయూతను అందిస్తాం



విజయవాడ,మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి అవకాశాల కోసం సుస్థిరమైన మత్స్య రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ ల మంత్రి కే. అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలు-2024 సందర్భంగా తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి, భద్రత కోసం మత్స్య రంగంలో ఎదురవుతునన క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి ప్రతి ఏటా నవంబర్ 21 న ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని జరుపుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుదీర్ఘ తీర ప్రాంతం 1020 కిమీ, 2.26 లక్షల హెక్టార్ల ఆక్వా కల్చర్ అనేక నీటి వనరులను కలిగి ఉందన్నారు. దేశంలో 75 శాతం కంటే ఎక్కువ కల్చర్ రొయ్యలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, భారతదేశం యొక్క ఆక్వా హబ్ గా నిలుస్తుందన్నారు.

ఆక్వా రంగానికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తే రాష్ట్రానికి అత్యధిక ఆదాయం వస్తుందన్నారు. దశాబ్దాల నుంచి మత్స్యకారులకు స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్.టీ.రామారావు అండగా నిలుస్తున్నారని, ఆ వరవడిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారన్నారు. మత్స్యకారులకు రాజకీయంగా ప్రముఖ స్థానం కల్పించడమే కాకుండా వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు మత్స్యకారులను పట్టించుకున్న పాపాన పోలేదని కేంద్రం నుంచి నిధులను కూడా పొందలేకపోయారన్నారు.

అంతేకాకుండా 217 జీవో ను తెచ్చి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టేరన్నారు. కేరళ రాష్ట్రంలో మాదిరిగా ప్రతి 30 కిలోమీటర్ కు ఒక హార్బర్ కాని ఒక జెట్టీ కాని ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటే మత్స్యకారులకు మేలు కలుగుతుందన్నారు. 2014-19 లో ఇచ్చిన విధంగా వేట సమయంలో చనిపోయిన వారికి రూ. 5 లక్షలు ఇచ్చేవారమని, గత ప్రభుత్వ సమయంలో చనిపోయిన వారిలో కొద్దిమందికి మాత్రమే చెల్లించి మిగతా వారికి చెల్లించలేదన్నారు. ఆ బకాయిలు మూడున్నర కోట్లు, డీజిల్ సబ్సిడీ రూ. 34 కోట్లు అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. జోన్, నాన్-జోన్ అనే తేడా లేకుండా అందరికీ విద్యుత్ సబ్సిడీ అందిస్తామన్నారు. మత్స్యకారులకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లే బోట్ కు ట్రాన్స్ పాండర్స్ బిగిస్తే చేపలు ఎక్కడ ఉన్నదీ, తుపానుల తీవ్రత, అకాల వర్షాలు తెలుస్తాయని, ఇప్పటికే 4,500 బోట్లకు ట్రాన్స్ పాండర్స్ ఏర్పాటు చేశామని.. రాష్ట్రంలో 30,000 బోట్లకు కూడా వాటిని ఏర్పాటు చేస్తామన్నారు.

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, దేశంలో 1997 నుండి ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, భవిష్యత్ తరాలకు ఈ సంప్రదాయాన్ని అందించేలా రాష్ట్రంలో కూడా నిర్వహిస్తున్నామన్నారు. మత్స్యకారులకు అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయని, చాలా పథకాలు ప్రచారంలోకి రావటంలేదన్నారు. మత్స్యకారులకు రూ. 750 కోట్లు బడ్జెట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయించారన్నారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు చెల్లించే భృతిని మా నాయకుడు తీసుకొచ్చారన్నారు. జీవో 217 మత్స్యకారుల జీవితాలను అంధకారంలోకి నెట్టిందన్నారు. దానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాల చేశామని.. అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ఆ జీవోను రద్దు చేశామన్నారు.

కాకినాడ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) గత ప్రభుత్వంలో మత్స్యకారులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆ ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. 217 జీవోకు వ్యతిరేకంగా పోరాడిన సమయంలో చంద్రబాబు నాయుడు మాకు అండగా నిలబడ్డారని.. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఆ జీవోను రద్దు చేశారన్నారు.

జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత ఆక్వా ఉత్పత్తులపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను మంత్రులు తిలకించారు. మత్స్యకార రంగంలో విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డులతో సత్కరించారు కార్యక్రమంలో శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, ఏపీ పారిశ్రామిక మౌలిక కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మంతెన రామరాజు, అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఏపీ రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి సాధికార సంస్థ కో వైఎస్ చైర్మన్ ఆనం వెంకట రమణ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక పాడి అభివృద్ధి మరియు మత్స్య శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్, మత్స్యశాక కమిషనర్ టి. డోలా శంకర్, వివిధ మత్స్యకార సంఘాల ప్రతినిధులు తదితరలు పాల్గొన్నారు.



# ఏపీలో విద్యార్థులకు శుభవార్త.. అకౌంట్‌లలోకి డబ్బులు జమ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఉత్తర్వులు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విద్యాసంవత్సరం నుంచి కాలేజీ బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేసే పాత విధానాన్ని పునరుద్ధరించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలోని విధానాన్ని రద్దు చేసి.. ఇకపై రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు నేరుగా కాలేజీల అకౌంట్‌లకు జమ చేస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. గత ఐదేళ్లుగా అమల్లో ఉన్న విధానానికి స్వస్తి పలికింది.. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన ఫీజులను నేరుగా కాలేజీల ఖాతాలకు జమ చేసే విధానం తీసుకొచ్చింది.. ఈ విద్యా సంవత్సరం నుంచే దీనిని అమలు చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ తెలిపింది. 2024-25 విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఇచ్చే ఫీజులు (ఎస్సీ విద్యార్థులు మినహా) కాలేజీల బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేయనున్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థుల హాజరు ఆధారంగా విడుదల అవుతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఫీజుల అంశంపై త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తమంటున్నారు అధికారులు. 2019కి ముందు ఫీజులను కాలేజీలకు జమ చేసే విధానం ఉండగా.. గత ప్రభుత్వం ఈ విధానాన్ని మార్చేసింది. ఈ ఫీజు రీయింబర్స్ డబ్బులు తల్లుల బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేశారు. అయితే కొంతమంది విద్యార్థులు ఈ విధానంతో ఇబ్బందిపడ్డారనే విమర్శలు వచ్చాయి. ఈ విధానంతో.. కాలేజీ యాజమాన్యాలు ఫీజుల విడుదలతో తమకు సంబంధం లేదని.. ముందుగానే కట్టించుకున్న సంగతి తెలసిందే.గత ప్రభుత్వ హయాంలో ఏటా ఫీజులు విడుదల చేయకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులు కాలేజీలకు ఫీజులు చెల్లించిన పరిస్థితి. ఆ తర్వాత తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి ఖాతాల్లో ఫీజులు జమ చేశారు. 2023-24 విద్యా సంవత్సరంలో మూడు క్వార్టర్ల ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయంటోంది ప్రభుత్వం. దీంతో కోర్సులు పూర్తిచేసుకున్న విద్యార్థులు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీలు ఇబ్బందిపడ్డాయి. దీంతో చాలామంది విద్యార్థులు అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం పాత విధానం పునరుద్ధరించి ఫీజుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వగా..ఈ మేరకు ఇప్పుడు పాత విధానం తీసుకొస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై కాలేజీల అకౌంట్లలోనే డబ్బుల్ని జమ చేయనున్నారు. ఇప్పటికే మంత్రి నారా లోకేష్ ఈ అంశంపై క్లారిటీ ఇచ్చారు. తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## ఆంధ్రప్రదేశ్‌పై అల్పపీడనం ప్రభావం.. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు, పెరిగిన చలి తీవ్రత

అమరావతి : బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడుతుందని వాతావరణశాఖ అంచనా వేసింది. అండమాన్ నికోబార్ దీవులకు దక్షిణ దిశగా, దాని పరిసన ప్రాంతాల గగనతలంపై సుమారు రెండు కిలోమీటర్ల ఎత్తున ఈ ఆవర్తనం ఏర్పడటానికి అనుకూల వాతావరణం ఉందంటున్నారు.ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతుందని.. నవంబర్ 23వ తేదీ నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అల్పపీడనంగా మారిన అనంతరం నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడతుందని చెబుతున్నారు.ఏపీలో మరోసారి వర్షాలు కురుస్తాయంటోంది వాతావరణశాఖ. అండమాన్ సముద్రంలో ఇవాళ ఉపరితల ఆవర్తనం ఏర్పడనుంది. ఈ ప్రభావంతో ఈనెల 23న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత రెండు రోజుల్లో ఈ అల్పపీడనం వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ భావిస్తోంది. ఈ నెల 24 నుంచి అల్పపీడనం ప్రభావంతో తమిళనాడు, కేరళలో విస్తారంగా, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. రైతులు ఇప్పటి నుంచే వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇవాళ, శుక్రవారం, శనివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, సీమ ప్రాంతాల్లో వర్షాలు పడవని చెబుతున్నారు.మరోవైపు రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగింది. అలాగే రాత్రి ఉష్ణోగ్రతలు రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యాయి. రాత్రి పూట ఉష్ణోగ్రతలు పడిపోతుండగా.. ఉదయం 10 గంటల వరకు పలు ప్రాంతాల్లో పొగ మంచు కమ్ముకుంటోంది. పగటి సమయంలో ఉష్ణోగ్రతలు కూడా క్రమంగా తగ్గుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో చలి తీవ్రత పెరిగింది. ఉమ్మడి విశాఖపట్నం మన్యంలో జనాన్ని చలి వణికిస్తోంది. మంగళవారం డుంబ్రిగుడలో 8.2, జి.మాడుగులలో 8.4, అరకులోయలో 8.5, పాడేరులో10.9, ముంచంగిపుట్టులో 10.9, చింతపల్లిలో 11.3, గూడెంకొత్తవీధిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.మరోవైపు తెలంగాణలో కూడా చలి చంపేస్తోంది. హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లో చలి తీవ్రత పెరిగిపోయింది. హైదరాబాద్ తో పాటు సిటీ శివార్లలో ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలకు పడిపోయింది. చలి దెబ్బకు నగర వాసులు వణికిపోతున్నారు. ఉదయం సమయంలో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. వృద్ధుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. జనాలు బయటకు రాలేకపోతున్నారు. తెలంగాణలోని ఏజెన్సీ మండలాల్లో చలి పంజా విసురుతోంది. గ్రామాల్లో తెల్లవారుజామున కురుస్తున్న మంచుతో బయటకు వెళ్లేందుకు ప్రజలు భయపడుతునన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతతో ప్రజలకు ఉదయం తొమ్మిది దాటితే కానీ బయటకు రాలేని పరిస్థితి కనిపిస్తోంది.

## 'మన్ కీ బాత్' తరహాలో ఏపీ ప్రజల ముందుకు సీఎం చంద్రబాబు!




అమరావతి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న 'మన్‌కీ బాత్' రేడియో కార్యక్రమం ప్రాచుర్యం పొందిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక సమస్యలు, విశిష్ట వ్యక్తులు, సందర్భాలపై ప్రధాని మోదీ మాట్లాడుతూ జనాల్లోకి తీసుకెళుతున్నారు. 'మన్‌కీ బాత్' తరహాలోనే సీఎం చంద్రబాబునాయుడు కూడా ప్రత్యేక కార్యక్రమం ద్వారా నేరుగా ఏపీ ప్రజలతో ముఖాముఖీ మాట్లాడబోతున్నారు. ఆడియో, వీడియో రూపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతానికి చర్చలు జరుగుతున్నట్టు సమాచారం.ఈ మేరకు అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు బుధవారం కీలక ప్రకటన చేశారు. త్వరలోనే ప్రజలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. కాగా సంక్రాంతి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం.1995-2004 మధ్య ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో 'డయల్ యువర్ సీఎం' ప్రత్యేక కార్యక్రమాన్ని చంద్రబాబు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ కార్యక్రమం, మన్ కీ బాత్ కలయికలో ఒక నూతన కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మాట్లాడాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ మేరకు ఆయన సిద్ధమవుతున్నారని తెలిసింది.

## బిలియనీర్ గౌతమ్ అదానికి షాక్.. లంచం, మోసం ఆరోపణలు.. అరెస్ట్ వారెంట్ జారీ!



అమరావతి : బిలియనీర్ గౌతమ్ అదానికి అమెరికాలో షాక్ తగిలింది. అదానిపై 250 మిలియన్ డాలర్ల ఫ్రాడ్, బ్రైబరీ కేసు నమోదైంది. గౌతమ్ అదానీ సహా మేనల్లుడు సాగర్ అదానీపై ఆరోపణలున్నాయి. గ్రీన్ ఎనర్జీకి చెందిన ఇద్దరు ప్రతినిధులపైనా అభియోగాలు ఉన్నాయి.అదానీ గ్రూప్ ఛైర్మన్, దేశంలోనే రెండో అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీకి పెద్ద షాక్ తగిలింది. అదానీ, మరో ఏడుగురు ఖూలో బిలియన్ల డాలర్ల విలువైన లంచం, మోసానికి పాల్పడ్డారు. అమెరికా కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. అదానీ, అతని మేనల్లుడుపై అరెస్ట్ వారెంట్లు జారీ అయ్యాయి. ఈ కేసులో పేరు రావడంతో, అదానీ గ్రూప్ అమెరికాలో 600 మిలియన్ డాలర్ల విలువైన బాండ్‌ను రద్దు చేసింది. భారత అధికారులకు 250 మిలియన్ డాలర్ల లంచం ఇచ్చారని అభియోగాలు ఉన్నాయి. లంచం ఇచ్చి అధికారులతో అబద్దాలు చెప్పించారని ఫ్రాడ్ కేసు నమోదైంది. గౌతమ్ అదానీతో పాటు మేనల్లుడు సాగర్ అదానీ, మరో ఆరుగురిపై కేసు నమోదైంది. అమెరికా, విదేశీ ఇన్వెస్టర్ల నుంచి వేల కోట్ల రూపాయల సంపదను ఆకర్షించినట్లు గౌతమ్ అదానిపై అభియోగాలు నమోదు అయ్యాయి.అమెరికాలో కేసు నమోదవ్వడంతో ఆదానీ షేర్లు ఒక్కసారిగా కుప్పకూలాయి.

ఎకనామిక్ టైమ్స్ ప్రకారం, ప్రాసిక్యూటర్లు బుధవారం అభియోగా లను ప్రకటించారు. సోలార్ ఎనర్జీ కాంట్రాక్టులు పొందేందుకు అదానీ గ్రూప్ భారత అధికారులకు లంచం ఇచ్చిందనే ఆరోపణలు వచ్చాయి. గ్రీన్ ఎనర్జీలో పెట్టుబడులు పెట్టనున్నట్లు అదానీ బుధవారం ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల విజయంపై కంపెనీ ఛైర్మన్ అభినందనలు తెలుపుతూ ఈ ప్రకటన చేశారు. రాయిటర్స్ నివేదిక ప్రకారం, పెట్టుబడిని ప్రకటించినప్పుడు, అదానీ ఎన్నికల విజయంపై అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌ను కూడా అభినందించారు. ఇంధన కంపెనీలకు నిబంధనలను సులభతరం చేస్తామని ట్రంప్ హామీ ఇవ్వడం గమనార్హం. ఇది సమాఖ్య భూములపై ??పైపులైన్లను డ్రిల్ చేయడం, నిర్మించడం వారికి సులభతరం చేస్తుంది.

**అదానీ కేసు ఏమిటి?**

యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ దాఖలు చేసిన కేసు ప్రకారం, గౌతమ్ అదానీ యుఎస్ పెట్టుబడిదారులను మోసగించినట్లు, అధికారులకు లంచం ఇచ్చినట్లు ఆరోపణలు వచ్చాయి. అదానీ, ఇతరులు తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయడం ద్వారా పెట్టుబడిదారులు, ప్రపంచ ఆర్థిక సంస్థల నుండి నిధులు తీసుకున్నారని ఆరోపించారు. ఆ తర్వాత ఆ మొత్తాన్ని లంచం కోసం వినియోగించారు. అదానీ, ఇతరులు సుమారు 265 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 2237 కోట్లు) లంచాలు చెల్లించారని అభియోగపత్రం పేర్కొంది. ఈ కాంట్రాక్టులు రెండు దశాబ్దాల్లో 2 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 16882 కోట్లు) లాభాన్ని ఆర్జిస్తాయని ఆయన అంచనా వేశారు. ఇందులో పాల్గొన్న కొందరు వ్యక్తులు గౌతమ్ అదానీని సూచించడానికి 'న్యూమెరో యునో', 'ది బిగ్ మ్యాన్' వంటి కోడ్ పేర్లను ఉపయోగించారని ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు.

## బీచ్ రోడ్‌లో హెలికాప్టర్ దిగిందోచ్.. విశాఖలో ఇక నాన్ స్టాప్ సందడే సందడి..!



విశాఖపట్నం: విశాఖ బీచ్ రోడ్‌లో ఓ హెలికాప్టర్ ల్యాండ్ అయింది.. అది కూడా మామూలు హెలికాప్టర్ కాదు.. నేవీలో విశేష సేవల నుంచి ఇప్పుడు మీ ముందుకు వస్తోంది.. అదే యూహెచ్-3హెచ్ హెలికాప్టర్..! ఇప్పుడు మీకు అత్యంత చేరువవుతూ.. తనలో దాగి ఉన్న విజ్ఞానాన్ని పంచేందుకు సిద్ధమవుతోంది.. ఆశ్చర్యంగా ఉంది కదూ.. అయితే ఛలో ఆర్కే బీచ్..ఆర్కే బీచ్ అనగానే సుందరమైన సాగర్ తీరం ఆహ్లాదాన్ని పంచే వాతావరణం.. ఇప్పుడు దానికి మరింత వన్నె తెచ్చేలా నావికాదళ మ్యూజియంలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటికే ఆర్కే బీచ్ రోడ్డు సబ్ మెరైన్ జలం తర్గామి మ్యూజియం, టీయూ-142 యుద్ధ విమానం మ్యూజి యం, సీహారియర్ విమానాలను ప్రదర్శనకు ఉంచారు. ఇవి సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అయితే.. ఇప్పుడు విశాఖకు బీచ్ రోడ్ కు మరింత వన్నె తెచ్చేలా మరో మ్యూజియం సిద్ధమవుతోంది. అదే యుహెచ్-3 హెలికాప్టర్ మ్యూజియం.

**పదిహేడేళ్ల పాటు సుదీర్ఘ సేవలందించి..**

నేవీలో పదిహేడేళ్ల సుదీర్ఘ సేవలు అందించిన యుహెచ్-3 హెలికాప్టార్.. ఈ ఏడాది జూన్ 28వ తేదీన ఐఎన్ఎస్ డేగాలో డీ కమిషనింగ్ జరిగింది. అయితే.. యుహెచ్-3హెచ్ హెలికాప్టర్‌ను ఇస్తామని.. దానిని కూడా మ్యూజియంగా మలచాలని కలెక్టర్ ద్వారా విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ వీఎంఆర్డీఏ - ఎవీ=ణూా ను నేవి కోరింది. దానికి వారు సానుకూలంగా స్పందించడంతో అందుకు తగిన ఏర్పాట్లు మొదలయ్యాయి. చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఈస్టన్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి స్మారక ఫాలకాన్ని అందజేశారు. ఆ తర్వాత.. హెలికాప్టర్ మ్యూజియం నిర్మాణ పనులు వేగం అందుకున్నాయి. ఇందులో భాగంగానే.. హెలికాప్టర్ ను విడిభాగాలుగా చేసి.. ఐఎన్ఎస్ డేగా నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చి భారీ క్రేన్ సాయంతో బీచ్ రోడ్ లో ఇన్స్టాల్ చేస్తున్నారు. శరవేగంగా ఈ పనులు సాగిపోతున్నాయి.

**హెలికాప్టర్ తో సెల్ఫీలు..సందడే సందడి..**

ఎక్కడో దూరం నుంచి, నేవి డే వేడుకల్లో దర్శనం ఇచ్చే ఈ హెలికాప్టర్ కళ్ళ ముందు కనిపిస్తున్నడంతో సందర్శకులు భారీగా తరలివస్తున్నారు. మ్యూజియంగా మారబోతున్న ఈ హెలికాప్టర్ ను ఆసక్తిగా తిలకిస్తున్నారు. సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేస్తున్నారు.

**మూడు వైపులా ముఖద్వారం ఉండేలా..**

ఆర్కే బీచ్ రోడ్ లో ఉన్న మిగతా మ్యూజియంలకు టోటల్ డిఫరెంట్ గా ఈ యుహెచ్-3 హెలికాప్టార్ మ్యూజియం ను నిర్మిస్తున్నారు. మూడు వైపులా ముఖద్వారం వచ్చేలా అద్దాలతో చక్కటి డిజైన్ రూపొందించారు. దీనికి సుమారుగా 80 లక్షల వ్యయం అంచనా వేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తవడంతో.. ఈ నిర్మాణం పూర్తయితే బీచ్‌కు అదనపు ఆకర్షణగా మారను ంది..

**గస్తీ, రెస్క్యూలో ధీశాలి యుహెచ్-3**

ఈ యుహెచ్-3 హెచ్ హెలికాప్టర్ గస్తీ తీ పాటు సహాయక చర్యల్లో దిశాలిగా అభివర్ణిస్తుంటారు. నేవీలోకి 2007లో ప్రవేశించింది. యుద్ధనౌక ఐఎన్ఎస్ జలాశ్వతో అనుసంధాన ంగా పనిచేసింది. తీర ప్రాంత గస్తీకి, విపత్తుల సమయంలో సహాయ కార్యక్రమాలు చేపట్టడానికి, సముద్రంలో తప్పిపోయిన వారిని గాలించడానికి, నేవీకి సంబంధించిన సరకులను తరలించడానికి దీని సేవలను విరివిగా వినియోగించుకున్నారు. దీని సర్వీసు పూర్తి కావడంతో ఈ ఏడాది జూన్ 28న విశాఖలోని ఐఎన్ఎస్ డేగాలో డీ ఇండక్షన్ వేడుక జరిగింది. 17 ఏళ్ల పాటు అద్భుతమైన సేవ చేసిన ఈ హెలికాప్టర్ కు తూర్పు నావికదళం ఘనంగా వీడ్కోలు పలికింది. ఆ కార్యక్రమానికి తూర్పు నాలుగుకారుల కామాండెంట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా అధ్యక్షత వహించారు. యుహెచ్ 3హెచ్ స్క్వేర్డ్రోని అనుభవజ్ఞులైన అధికారులు నావికదళ హెలిక్యాప్టర్ అద్భుతమైన సేవలను గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులతో ఆ క్షణాలను గుర్తు చేసుకున్నారు. యుహెచ్ 3హెచ్ స్క్వేడ్రన్ లోని ఐ ఎన్ ఏ ఎస్ 350 వద్ద సి కింగ్ 42 సి హెలికాప్టర్ తో నావికాదళానికి భర్తీ చేయనున్నారు. సముద్ర ప్రతికూల వాతావరణం లోను యుహెచ్ 3హెచ్ హెలికాప్టర్ భారత నావికాదంలో చేసిన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుంది.

**2007లో నావికాదళంలో చేరి.. విశేష సేవలందించి..**

1960 దశకంలో యుఎస్ లో ఇది తయారైంది. ఆ తరువాత 2007 ఐఎన్ఎస్ జలాస్వ యుద్ధ నౌకతోపాటు భారత తీరానికి తీసుకువచారు. యుహెచ్3హెచ్ హెలికాప్టర్ 2009 మార్చి 24న విశాఖలోని ఐఎన్ఎస్ డేగా వద్ద %×చీూఎూ% 350 'సారస్ ' గా నామకరణం చేశారు. ఈ హెలికాప్టర్ బహుముఖ సేవలను అందించింది. హ్యుమానిటీరియల్ అసిస్టెంట్ అండ్ డిజాస్టర్ రిలీఫ్ కార్యకలాపాలతో ఆఫ్టర్ ఇన్స్టాలేషన్ భద్రత ప్రత్యేక కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించింది. అధునాతన శోధన రెస్క్యూ సామర్థ్యాలు లాజిస్టిక్ సపోర్ట్ చేస్తూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో చాలా కీలకపాత్ర పోషించింది. లెక్కలేనన్ని ప్రాణాలు కాపాడింది ఈ హెలికాప్టర్. శక్తివంతమైన సారస్ స్క్వాడ్రన్ కు చెందిన ఈ హెలికాప్టర్ 'బలం, శౌర్యం, పట్టుదల' అనే నినాదంతో విరివిగా సేవలంది ంచింది. అప్రమత్తమైన నిఘాను నిర్వహించడమే కాకుండా అంచలంచలుగా అంకితభావంతో మన దేశం సముద్ర సరిహద్దుల భద్రతపైనా తన విశేష సేవలను అందించింది.

**ఆ హెలీక్యాప్టరే అది..!**

నేవీ విధుల్లో ఉండే ఈ హెలికాప్టర్.. తన విధి నిర్వహణలో భాగంగా ప్రతియటా ఒకసారి సందర్శకులు ముందుకు వచ్చేది. అది విశాఖలో ఏటా డిసెంబరులో నిర్వహించే నేవీ డే కార్యక్రమాల్లో బీచ్ రోడ్ లో జరిగే విన్యాసాలలో పాల్గొనేది ఈ హెలికాప్టర్. కమెండోలు తాళ్ల ద్వారా సముద్రంలో దిగి బాధితులను రక్షించడానికి ఈ యుహెచ్-3 హెచ్ హెలికాప్టర్‌నే వినియోగించేవారు. ఇప్పుడు అదే హెలికాప్టర్ మ్యూజియంగా మారబోతోంది. నావికాదళంలో తన సేవా జీవితం ముగించిన ఈ యుహెచ్3హెచ్.. విశాఖలోని సిటీ ఆఫ్ డెస్టినీలో.. ప్రత్యేక పర్యాటక ప్రాంతమైన ఆర్కే బీచ్ శాశ్వత ప్రదర్శనగా రాబోతోంది. విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందిస్తోంది. నావికాదళం శక్తి సామర్థ్యాలను చాటి చెప్పడంతో పాటు భావితరాలకు స్ఫూర్తినిస్తుంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్‌పై చంద్రబాబు ప్రశంసలు

అమరావతి : దీపం పథకం-2ను రాష్ట్ర ఆహార మరియు పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. బుధవారం జరిగిన శాసనసభ సమావేశాల్లో సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... గతంలో మహా రాష్ట్రకు చెందిన రామ్‌నాయక్ అనే కేంద్ర మంత్రిని, ప్రధాని వాజ్‌పేయ్‌ని మెప్పించి ఆ రోజుల్లోనే దీపం పథకంను ఇంటింటికీ అమలు చేసిన పార్టీ టీడీపీ అన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎన్నికల్లో చెప్పా మని... ఆ దిశగా ముందుకె ళుతున్నామన్నారు.కొందరు తెలియ నివాళ్లు గ్యాస్ ఎక్కడిచ్చారని మాట్లాడుతున్నారని... ఇది క్యాష్ కాదు చేతికివ్వడానికి... గ్యాస్ అని చలోక్తి విసిరారు. కేవలం రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఆధారంగానే గ్యాస్ బుకింగ్ చేసుకునే వారందరికీ ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. ఇష్ట టికైనా వాస్తవాలు తెలుసుకుని...

## లోకేష్‌ను కదిలించిన వీడియో.. ఈ చిన్నారి పరిస్థితి చూస్తే కన్నీరు ఆగదు..



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఓ సంఘటనపై మంత్రి లోకేష్ స్పందించారు. ఓ బాలుడు భిక్షాటన చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఎక్స్ వేదికగా లోకేష్ పోస్ట్ చేశారు. ఆ వీడియో చూడగానే తన గుండె తరుక్కుపోయిందన్న మంత్రి వెంటనే బాలుడిని సంరక్షిస్తామని, ఆ పని చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.బాల్యం ఒక వరం.. ఎలాంటి బాధలు, బాధ్యతలు లేకుండా సాఫీగా సాగిపోవాల్సిన సమయం. అందుకే జీవిత ప్రయాణంలో బాల్యాన్నే ప్రతీ ఒక్కరూ ఎంతో ఇష్టపడుతుంటారు. అయితే అందరికీ బాల్యం ఇలాగా అందంగా ఉంటుందా అంటే కచ్చితంగా అవునని చెప్పలేని పరిస్థితి. విధి వెక్కిరించడమో, తల్లిదండ్రుల పొరపాటే కారణం ఏదైనా.. సంతోషంగా సాగాల్సిన బాల్యం కష్టాలమయం అవుతుంది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసుకుకున్న ఓ సంఘటన అందరినీ కంటతడి పెట్టిస్తోంది. దీనిపై ఏకంగా మంత్రి నారా లోకేష్ స్పందించారు.వివరాల్లోకి వెళితే.. ఆడుతూ పాడుతూ జీవించాల్సిన ఓ పసి బాలుడి దుస్థితిని చూసి మంత్రి నారా లోకేశ్ చలించిపోయారు. కర్నూలులో రోడ్డు పక్కన యాచిస్తూ దయనీయ స్థితిలో ఉన్న ఓ చిన్నారికి సంబంధించిన దృశ్యాలను వీడియో తీసి.. మంత్రి లోకేశ్‌ను ట్యాగ్ చేస్తూ ఓ నెటిజన్ పోస్టు చేశారు. సంతోష్ కుమార్ అనే ఓ నెటిజన్ భిక్షాటనం చేస్తున్న ఓ చిన్నారి వీడియోను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు.కనీసం ఐదేళ్లు కూడా నిండని ఓ కుర్రాడికి ఒంటి నిండా సిల్వర్ కలర్ పూసి రోడ్డు పక్కన కూర్చొబెట్టారు. అయితే ఆ సమయంలో చిన్నారికి నిద్ర రావడంతో కునుకుపాట్లు తీస్తూ కనిపించాడు. దీనంతటినీ వీడియోగా తీసి ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు సంతోష్ కుమార్.ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్‌గా ట్యాగ్ చేస్తూ.. కర్నూలు పట్టణంలో డ్రస్ సర్కిల్ షాపింగ్ మాల్‌కు సమీపంలో ఓ చిన్నారితో బిక్షాటనం చేయిస్తున్నారు. కుర్రాడిని బాగా హింసిస్తూ చివరికి భోజనం కూడా అందించక కుండా ఇబ్బంది పెడుతున్నారు అంటూ ఓ పోస్ట్ చేశారు. దీంతో ఈ అంశంపై మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందిం చారు.ఈ సంఘటన చూస్తుంటే గుండె తరుక్కుపోతోం దని, భద్రత ప్రతీ చిన్నారి హక్కు అని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఆ చిన్నారిని గుర్తించి రక్షణ కల్పిస్తామని, తామే స్వయంగా ఆ బుడ్డోడి రక్షణకు జవాబుదారిగా ఉంటామని స్పందించారు. అలాగే బాలుడి దుస్థికి కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సాయం కోసం అర్థిస్తుంటే..



హైదరాబాద్ : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి సాయం కోసం అర్థిస్తుంటే చుట్టూ చేరిన జనం మాత్రం తీరిగ్గా ఫొటోలు, వీడియోలు తీసుకుంటూ.. వాటిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తూ ఎంజాయ్ చేశారు. సమాచారం అందుకున్న 108 వాహనం వచ్చి ఆసుపత్రికి తరలించే సరికే అతని ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. కీసర అవుటర్ రింగ్ రోడ్డు వద్ద నిన్న జరిగిందీ ఘటన.పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్‌కు చెందిన వి. ఏలేందర్ (35) కీసర రాంపల్లి చౌరస్తాలో ఉంటున్నారు. నిన్నసాయంత్రం కీసరలో తాను నిర్మిస్తున్న ఇంటిని చూసేందుకు స్కూటీపై బయలుదేరారు. ఈ క్రమంలో వెనక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. రోడ్డుపై పడిపోయిన ఏలేందర్ తనను కాపాడాలంటూ అటుగా వెళ్తున్న వారిని చూసి కేకలు వేసి అర్థించారు. గమనించిన లారీ డ్రైవర్ వాహనాన్ని రివర్స్ చేయడంతో ఏలేందర్ కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. దీంతో విలవిల్లాడిపోయిన ఏలేందర్ తనను ఆసుపత్రికి తీసుకెళ్లాలని కన్నీటితో వేడుకున్నారు. ఆయన కన్నీళ్లు అక్కడున్న వారిని కదిలించలేకపోయాయి. 108కు సమాచారం అందించి అతడిని ఫొటోలు, వీడియోలు తీస్తూ గడిపేశారు. ఆ తర్వాత 108 వాహనం వచ్చి బాధితుడిని ఈసీఐఎల్ చౌరస్తాలోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే అతడు చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. లారీ డ్రైవర్ లక్ష్మణ్‌పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## విజయవాడ వాసులకు గుడ్ న్యూస్.. హైదరాబాద్ వెళ్లాల్సిన పనిలేదు.. ఫుల్ జోష్!

అమరావతి : విజయవాడ వేదికగానే రాజధాని కార్యక్రమాలు మొత్తం కొనసాగుతూ ఉండటంతో అందుకు తగ్గట్టుగానే వీకెండ్ ఎంటర్టైన్మెంట్లు సిద్ధం చేసుకుంటూ ఏర్పాటు చేస్తున్నారు .వీకెండ్ ఎంజాయ్‌మెంట్‌కు ఇక మీరు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైకో వెళ్లాల్సిన అవసరం లేదు. విజయవాడ వేదికగా రాజధాని నడిబొడ్డున ఇకపై అల్ట్రా మోడ్రన్ హంగులతో బీజం పడబోతోంది. వీకెండ్ ఎంజాయ్‌మెంట్‌కు కేరాఫ్ అడ్రస్ గా విజయవాడ ఉండబోతోంది. ఇప్పటికే విజయవాడను శరవేగంగా అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తున్న వేళ కార్పొరేట్ కంపెనీలు సైతం విజయవాడ వేదికగా ఎంటర్టైన్‌మెంట్ జోన్ ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నాయి.తాజాగా విజయవాడ నగరంలో అన్ని రకాల హంగులతో మాల్స్ మల్టీప్లెక్స్, రెస్టారెంట్స్, గేమింగ్ జోన్స్, ఎంటర్టైన్‌మెంట్ క్లబ్బులు వెలుస్తుండగా, నగరం చుట్టుపక్కల గేమింగ్ జోన్స్ తో పాటు క్లబ్బులను సైతం ఏర్పాటు చేస్తున్నారు. అయితే అందుకు అదనంగా విజయవాడలో యూత్ కోసం ముఖ్యంగా నగరంలో పబ్బులు సైతం వెలుస్తున్నాయి.వీకెండ్ అంటే స్వతహాగా యూత్ అంతా ఎంజాయ్ చేసేందుకు పబ్బులు చుట్టూ పరిగెడుతుంటారు. అయితే హైదరాబాద్. బెంగళూరు, చెన్నైకి తగ్గట్టుగా విజయవాడలో పబ్బులు లేకపోవడంతో యువత ముఖ్యంగా చాలామంది వీకెండ్ వస్తే ఎంజాయ్‌మెంట్ కోసం ఈ మూడు పట్టణాలకు



వెళ్ళిపోతున్నారు. ముఖ్యంగా ఫ్రైడే ఈవినింగ్‌కి విజయవాడ నుంచి బయలుదేరి వెళ్ళిపోతూ ఉండటంతో ప్రస్తుతం ఆ పరిస్థితి ఇకపై పునరావృతం కాకుండా ఉండేందుకు భారీ ఎత్తున ఎంటర్టైన్‌మెంట్ జోన్లు వెలుస్తున్నాయి.విజయవాడ చుట్టుపక్కల మాల్స్, పబ్స్, ఎంటర్టైన్‌మెంట్ జోన్లు వెలుస్తూన్నాయి. తాజాగా విజయవాడ నగరంలో మరొక అధునాతనమైన హంగులతో పబ్బులు ఎర్పాటు అవుతున్నాయి. ఇప్పటివరకు విజయవాడలో ఉన్న నాలుగు ఐదు పబ్బులు కేవలం మల్టీప్లెక్స్ మాల్స్‌లో మాత్రమే ఉండటంతో ప్రస్తుతం యువత అవసరాలకు అనుగుణంగా నగరంలో మరిన్ని పబ్బులు ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు ముందుకు వచ్చారు. త్వరలోనే మరిన్ని పబ్బులు విజయవాడలో ఏర్పాటు అవుతూ ఉండటంతో యువత ఇకపై పక్క రాష్ట్రాలకు వెళ్లే అవకాశం లేకుండా ఇక్కడే అన్ని ఏర్పాట్లు చేస్తామని పబ్బు నిర్వాహకులు అంటున్నారు.పబ్బులు అంటే కేవలం తాగడం, ఊగడం మాత్రమే కాదని అందుకు తగ్గట్టుగానే లైవ్ కన్సర్ట్, ఈవెంట్స్, ప్రత్యేకమైన స్టేజ్ షోలు ఏర్పాటు చేయడమే ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు అంటున్నారు. ఇప్పటి వరకు బెంగళూరు,చెన్నై, హైదరాబాదు లాంటి పట్టణాల్లో పబ్స్ ఏర్పాటు చేసిన అక్కడ ప్రత్యేకంగా వీకెండ్స్ లో లైవ్ కంసెట్స్ సెలబ్రిటీ షోలు నిర్వహించడం ద్వారా యువతను మరింత ఎట్రాక్ట్ చేయడానికి అవకాశం ఉందని భావిస్తున్నారు.ప్రస్తుతం విజయవాడ నుంచి ఇతర రాష్ట్రాలకు పబ్ లకు వెళ్లే వాళ్లంతా కూడా లైవ్ కన్సర్ట్ కోసం తమ అభిమాన సింగర్స్, డాన్సర్స్, స్టేజ్ హోస్టులు, లైవ్ బ్యాండ్ల కోసమే వెళ్తున్నారని గ్రహించిన నేపథ్యంలో అందుకు తగ్గట్టుగానే విజయవాడలో ఇకపై పబ్బులు ఏర్పాటు చేయడం అక్కడ ఈవెంట్స్ నిర్వహించడం లాంటివి చేపడుతున్నారు. ప్రస్తుతం అమరావతి రాజధాని ఎక్కడికి పోదన్న సంకేతాలను స్పష్టంగా ప్రభుత్వం ఇచ్చిన నేపథ్యంలో ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు సైతం ఇక్కడి నుంచి తమ ఆపరేషన్ ప్రారంభించాయి.ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ అందుబాటులో ఉండటం త్వరలో విజయవాడ వేదికగానే రాజధాని కార్యక్రమాలు మొత్తం కొనసాగుతూ ఉండటంతో అందుకు తగ్గట్టుగానే వీకెండ్ ఎంటర్టైన్మెంట్లు సిద్ధం చేసుకుంటూ ఏర్పాటు చేస్తున్నారు. అందుకు ప్రభుత్వం సైతం సహకారం అందిస్తూ ఉండటంతో నిబంధనలు మేరకే అన్ని పబ్బులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## హైదరాబాద్‌లో రాష్ట్రపతి - ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపు ఇలా..!

హైదరాబాద్ : లోక్ మంథన్ మహోత్సవంలో పాల్గొంటారు. రాజ్ భవన్ లో బస చేయనున్నారు. ఈ మంథన్ మహోత్సవంలో దేశం నుంచి మాత్రమే కాకుండా విదేశాల నుంచి కూడా జానపద కళాకారులు హాజరవుతున్నారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేయనున్నారు. రెండు రోజుల పాటు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు, రేపు హైదరాబాద్ నగరంలో పర్యటించనున్నారు. ఈ సాయంత్రం రాష్ట్రపత హైదరాబాద్ చేరుకోనున్నారు. రాజ్ భవన్ లో బస చేస్తారు. ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారు. (శుక్రవారం) గిరిజన జాతర లోక్ మంథన్ మహోత్సవంలో ఆమె పాల్గొననున్నారు. ఈ తరహా మహోత్సవంతొలిసారి దక్షిణాది అయిన హైదరాబాద్ లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, వీరితో పాటు పలు రాష్ట్రాల గవర్నర్లు పాల్గొంటున్నారు.మన దేశ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే విధంగా లోక్ మంథన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన జానపద కళాకారులందరినీ ఒకే వేదిక మీదకు చేర్చి కళలను ప్రదర్శించనున్నారు. పదిహేను వందలకు మందికి పైగా జానపద కళాకారులు.విదేశాల నుంచి కూడా జానపద కళాకారులు హాజరవుతున్నారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేయనున్నారు. ఈ రోజు సాయంత్రం 5:30 నుంచి రాత్రి 9 గంటల వరకు బేగంపేట ఫ్లైఓవర్, హెచ్‌పీఎస అవుట్‌గేట్, శ్యామ్‌లాల్ బిల్డింగ్, పీపీఎన్‌టీ ఫ్లైఓవర్, ఎయిర్‌పోర్టు వై జంక్షన్, మోనప్ప జంక్షన్, యశోద హాస్పిటల్, కత్రియా హోటల్, రాజ్‌భవన్‌రోడ్డు, మెట్రో రెసిడెన్సీ, వీవీ విగ్రహం, ఖైరతాబాద్ ఫ్లైవోవర్, నెక్లెస్ రోటరీ, ఎన్టీఆర్ మార్గ్, తెలుగుతల్లి జంక్షన్, తెలుగుతల్లి వంతెన, కట్టమైసమ్మ ఆలయం, ఇక్బాల్ మినార్, పాత అంబేడ్కర్ విగ్రహం జంక్షన్, ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ స్టేడియం, అశోక్‌నగర్ జంక్షన్‌లో ట్రాఫిక్ మళ్లింపు చేయనున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.అదే విధంగా రేపు (శుక్రవారం) ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:15 వరకు రాజ్‌భవన్ కుడివైపు నుంచి వీవీ విగ్రహం కుడివైపు, కేసీపీ అన్నాలీ మంజిల్- తాజ్‌కృష్ణ 1/7 రోడ్డు, 1/4 రోడ్డు, ఎన్ఎఫ్‌సీఈఎల్ ఎస్ఎన్‌టీ, సాగర్ సొసైటీ, ఎన్టీఆర్ భవన్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, రోడ్డు నంబర్-45 జంక్షన్, కేబుల్‌బ్రిడ్జి, రోడ్డు నంబర్-65, జూబ్లీహిల్స్, ఎన్టీఆర్ భవన్, సాగర్ సొసైటీ, ఎస్ఎన్‌టీ- ఎన్ఎఫ్‌సీఎస, పంజాగుట్ట వంతెన, ప్రజాభవన్, బేగంపేట వంతెన, హెచ్‌పీఎస్ అవుట్‌గేట్, శ్యామ్‌లాల్ బిల్డింగ్, విమానాశ్రయం వైజంక్షన్, బేగంపేట ఎయిర్‌పోర్టు ప్రాంతాల్లో ఈ జంక్షన్లలో కాసేపు ట్రాఫిక్ నిలిపివేయనున్నారు.



## కూటమి తాజా టార్గెట్ ఫిక్స్ - జగన్ నెక్స్ట్ స్టెప్..!



అమరావతి :ఏపీలో వైసీపీ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎన్నికల్లో విజయం తరువాత కూటమి అసెంబ్లీలో.. బయటా మాజీ సీఎం జగన్ లక్ష్యంగా రాజకీయ వ్యూహాలు అమలు చేస్తోంది. పలువురు వైసీపీ నేతలు కూటమి పార్టీల్లో చేరారు. వైసీపీకి బలం ఉన్న శాసన మండలిలోనూ పలువురు ఇప్పటికే టీడీపీతో టచ్ లో ఉన్నారు. ఇక, ఇప్పుడు కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల పైన కన్నేసింది. అందులో భాగంగా స్థానిక సంస్థల్లో అవిశ్వాస కాల పరిమితి కుదిస్తూ తాజా మంత్రి వర్గ సమావేశంలో ఆమోదం తెలిపింది.తాజాగా జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశంలో కీలక చట్ట సవరణకు ఆమోదం లభించింది. రాష్ట్రం లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లో ఛైర్మన్లపై అవిశ్వాసం పెట్టే చట్ట సవరణ బిల్లును ఆమోదించింది. అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల నుంచి రెండేళ్లకి కుదిస్తూ సవరణ చేశారు. దీని వెనుక కూటమి ప్రభుత్వం పక్క ప్లాన్ తో వ్యవహరించినట్లు కనిపిస్తోంది. అసెంబ్లీలో ప్రస్తుతం వైసీపీ సభ్యుల సంఖ్య 11 మాత్రమే. అదే విధంగా మండలిలో వైసీపీ సంఖ్య బలం ఎక్కువగా ఉన్నా.. కొందరు వైసీపీ సభ్యులను కూటమి నేతలు తమ పార్టీల్లోకి వచ్చేలా ప్రయత్నాలు ముమ్మరం చేసారు.ఇప్పటికే రాజీనామా వైసీపీ సభ్యులు వాటి ఆమోదం కోసం పట్టుబడుతున్నారు. త్వరలో మండలి లో మరిన్ని ఖాళీలు భర్తీ సమయంలోనూ కూటమి పార్టీకే అవకాశం దక్కనుంది. ఇక.. స్థానిక సంస్థ ల్లో మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ మేయర్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు కొనసాగుతున్నారు. వైసీపీ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా పరిషత్ లను వైసీపీ కైవసం చేసుకుంది. అదే విధంగా తాడిపత్రి మినహా అన్ని మున్సిపాల్టీలు, కార్పోరేషన్లు సైతం వైసీపీ ఆధీనంలోనే ఉన్నాయి. ఇక, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పలు జిల్లా పరిషత్ లలో వైసీపీ సభ్యులు పార్టీ మారుతున్నారు. కూటమి పార్టీల్లో చేరుతున్నారు.క్రమేణా కూటమి పార్టీలకు అవసరమైన మెజార్టీ స్థానిక సంస్థల్లో వస్తున్నా.. జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవులు మాత్రం కూటమి పార్టీలకు దక్కటం లేదు. గతంలో స్థానిక సంస్థల్లో అవిశ్వాసం కాల పరిమితి నాలుగేళ్లుగా ఉండేది. ఇప్పుడు కూటమి ఈ పరిమితి రెండేళ్లకు కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా ఇప్పటికే రెండేళ్ల కాల పరిమితి ముగియటంతో వరుసగా స్థానిక సంస్థల్లో అవిశ్వాసాల ద్వారా తమ పార్టీలకు స్థానిక సంస్థలు దక్కేలా కూటమి పార్టీల నేతలు వ్యూహ రచన చేస్తున్నారు. ప్రస్తుతం చేసిన చట్ట సవరణ సైతం అందులో భాగమనే వాదన ఉంది. దీంతో, ఇప్పుడు వైసీపీ ఈ విషయంలో ఏం చేయబోతుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.


# Nato Advise To Citizens On How To Survive War

As tensions rise on the global stage, NATO countries are taking significant steps to ensure their populations are ready for the possibility military conflict. With the recent decision by the United States to authorize Ukraine's use of long-range weapons against Russia, a wave of concern has swept across member states. This has led a proactive approach, with countries like Sweden, Finland, and Norway issuing guidance to their citizens on how to prepare for war situations.In response to the growing geopolitical instability, Sweden and Finland, the newest members of NATO, have embarked on a campaign to inform their populations about wartime protocols. They've disseminated hundreds of thousands of leaflets outlining crucial steps civilians should take in the event of conflict. These guidelines cover a range of emergency preparedness measures, including dealing with lack of access to communication networks and electricity.The guidance distributed emphasizes the importance of maintaining a stockpile of essential items such as bottled water, non-perishable food, and basic stationery supplies. It details protective measures civilians can take to safeguard themselves and their families during conflict. Specific advice is provided for parents and guardians, urging them to keep an adequate supply of diapers, medication, and children's food on hand .Sweden's government has taken a particularly proactive step by planning the distribution of 5 million "In Case of War" pamphlets over the forthcoming weeks. This marks the fifth occasion since World War II that Sweden has undertaken such a precautionary measure. Since the release of these pamphlets online, over 55,000 downloads have been recorded, reflecting the public's growing concern about the deteriorating global situation. The government's statement accompanying the pamphlet release highlights the multifaceted threats the nation faces, including terrorism, cyber attacks, and misinformation campai gns. Similarly, Finland has taken measures to equip its citizens with knowledge on wartime preparedness, with a significant 58% of the Finnish population reportedly already stocking up on emergency supplies. Norway, too, has joined this initiative by distributing 2.2 million informational pamphlets to households across the country, ensuring every family is informed about how to act in the face of war.This move by NATO countries to educate their populations on emergency preparedness underscores the seriousness with which they view the current geopolitical tensions. As nations brace themselves for the potential of military conflict, the dissemination of these pamphlets serves as a grim reminder of the realities of war. The collective effort to mentally prepare citizens highlights the importance of readiness in uncertain times, emphasizing a community's resilience in the face of adversity.

## Andhra Shocker: 18 Schoolgirls Face Haircut Punishment!


In the classroom, where lessons are supposed to foster growth and discipline, an unsettling incident in Andhra Pradesh has flipped the script entirely. At Kasturba Gandhi Balika Vidyalaya, a residential girls' school in Alluri Seetharamaraju district, the line between punishment and brutality became painfully blurred. A teacher, Sai Prasanna, reportedly took matters into her own hands in an extreme bid to "instil discipline." Her method? Chopping off the hair of 18 students who were late for the morning assembly, an action that has now sparked outrage across the state.The students' tardiness was reportedly caused by a water shortage, a factor beyond their control. However, their arrival late to the assembly triggered a shocking reaction from the teacher, who not only cut their hair but also allegedly physically assaulted four students and made them stand in the harsh sun as part of the punishment. To add insult to injury, she reportedly instructed the girls to keep quiet about the ordeal. The punishment, meant to teach discipline, instead turned into an object lesson on cruelty.The truth of the incident began to unfold when students confided in their parents, leading to widespread condemnation. News of the teacher's actions spread quickly, casting a dark shadow over the educational institution. The incident has raised serious questions about the methods of discipline employed in schools and the responsibility teachers hold in shaping young minds.While Sai Prasanna defended her actions, claiming she did so to promote discipline, the public outcry has forced the authorities to intervene. An explanation from her is now awaited, and one can only hope that this shocking chapter serves as a reminder that discipline, when taken to extremes, can easily become a farce. After all, if she thought cutting hair was the solution, she may want to consider offering a class on "Constructive Discipline 101" for herself.

## Historic Shift: AP Ends 2-Child Policy After 30 Years!




With the lifting of the three-decade-old two-child restriction that prohibited those with more than two children from competing for local government, Andhra Pradesh has entered a new era. This change was brought about by the state government enacting two important bills on Monday: the AP Municipal Laws (Amendment) Bill, 2024, and the AP Panchayat Raj (Amend ment) Bill, 2024. The two-child norm, in existence since 1994, was intended to control the population by restricting the number of children candidates might have in order to compete for local body elections.The government's 1994 initial policy prohibited people with more than two children from running for office in local governing bodies such as Mandal Praja Parishads, Zilla Parishads, or Gram Panch ayats. The administration implemented this rule in an effort to curb the state's population increase.Chief Minister Chandrababu Naidu has insisted that the state's effective family planning initiatives make it acceptable to encourage individuals to have more children. He believes that this shift is essential for economic growth. He pointed out that the state's population growth is slowing down because Andhra Pradesh's general fertility rate is currently far lower than the replacement level.According to the National Family Health Survey (NFHS-5), the state's fertility rate has dropped to 1.7 children per wo man, which is less than the replacement norm of 2.1 children per woman. Given that most families decide to have fewer children, the administration sees an opportunity to modernize the program. Instead of limiting families, the state's new approach seems to be to promote expansion, one child at a time.

## What Are The Latest Reforms in TTD?



The holy Tirumala shrine has been one of the most important and culturally significant places of worship for the Hindu community over decades. In accordance, a massive mechanism - Tirumala Tirupati Devastanam Board - TTD is empowered with the job of regulating the activities here.Coming to the topic now, the newly formed TTD board under the leadership of BR Naidu has started to work on the new set of regulations and here is a look into the same.The TTD has made it very clear that non-Hindus are no longer permitted to work at the TTD. All the other-religion TTD workers will immediately be transferred to the AP government's jurisdiction under the VRS program. Henceforth, only Hindus are employed to work for TTD.TTD Chairman BR Naidu said, "We mandate declaration for other-religion people to set foot in Tirumala. If so, how can we let other-religion people to work at the TTD?". This is one of the most significant moves by the TTD.Also, the time constraint for the Sarvadarshan mechanism has been shifted to less than 3 hours. There will be efforts to ensure that Sarvadarshan pilgrims get through with the Darshan in 2-3 hours, as opposed to 10+ hours.From now on, no one is allowed to speak politics in front of the Tirumala temple. It is banned to speak pol itically motivated topics at Tirumala and this will be strictly enforced. Adding to that, all the guesthouses in Tiru mala are to be generically named after Balaji and no one is permitted to have private names for the respective guesthouses.

## 56% of Indian Students In American Universities Are Telugu's



In a significant move to bolster educational exchanges, Rebec ca Dramen, the US Consul General, announced efforts to ease the visa application process for Indian students. During her speech in Visakha patnam, she revealed that the US is keen on welcoming more Indian students for both study and residency. This initiative is a part of the broader International Education Week celebrations. Highlighting the importance of Indian students in the US, Dramen pointed out that they rank first in terms of international student populations, with a staggering 3.3 lakh students currently in the US. This demographic is particularly strong in students from Andhra Pradesh and Telangana, making up 56% of the total Indian student body in the US.To further streamline the visa process for Indians, the US has launched several initiatives under Dramen's consulship. Notably, the introduction of the "H1B Domestic Revalidation Program" in Washington is a significant stride forward. This pilot project allowed for the renewal of H1B visas for 10,000 Indians residing in the US, eliminating the need for them to return to India for the process Scheduled for a potential full-scale implementation next year, this program specifically caters to the Indian community. Additio nally, the commitment to reducing the visa appointment waiting time to just three months demonstrates a concerted effort to make the US more accessible to Indian students and professionals. This initiative has led to a record-breaking issu ance of 1.4 million visas to Indians in 2023 alone, marking the highest number issued to any country worldwide.Dramen and Public Affairs Officer Alexa nder McL aren's visit to Visakh apatnam underscores the US's commitment to fostering international education ties with India. The proposal to establish a visa application center in either Visakhapatnam or Vijayaw ada highlights this commitment. Such a center would significantly ease the visa application process for countless students and professionals in Andhra Pradesh, aiming to further increase the number of Indians studying and living in the US. Currently, the majority of India n students in the US are pursuing master's degrees, but there is an anticipated rise in undergraduate enrollments in the coming years. The US Consulate General in Hyderabad has been particularly instrumental in this process, issuing more non-immigrant visas than any other consulate in India, including Delhi, Mumbai, Chennai, and Kolkata. This summer, over 47,000 student visa interviews were conducted in Hyderabad alone. With an average of 1,600 visas granted daily, there are plans to increase this number to 2,500 by February 2025. This ambitious target reflects the US's dedication to welcoming Indian talent and fostering cross-cultural academic exchanges.In conclusion, the US's initiatives to streamline the visa process for Indians, coupled with proposals for new visa application centers, reflect a strategic approach to strengthening Indo-US relations through education. The efforts to reduce waiting times and implement programs like the H1B Domestic Revalidation demonstrate a clear commitment to making the US more accessible to Indian students and professionals. With the number of Indian students in the US already at an all-time high, these measures are set to enhance bilateral ties further and enrich the educational landscape in both countries.

# Bengaluru, Hyderabad See Explosive Growth in Property Prices



Like a tidal wave smashing across major cities, India's real estate industry is expanding dramatically. Compared to the same period last year, the average price of properties sold in the top seven cities in the first half of this fiscal year jumped by 23 percent to an astounding Rs 1.23 crore. Luxury residences have emerged as the new gold standard as private consumption and disposable income grow. This increasing wave is vividly depicted in the analysis by Anarock Group, which demonstrates how the epidemic has only increased demand for upmarket real estate.Despite a minor decline in the quantity of units sold, over 2.27 lakh residences valued at Rs 2.79 lakh crore were sold in these cities in the first half of FY2025, marking a significant increase in sales value. The increasing demand for luxury real estate is evident from this statistics. The move towards high-priced purchases is highlighted by the 18% increase in total sales value, despite a 3% decline in overall unit sales. Due to the region's thriving luxury market, Delhi-NCR led the charge with the largest increase in average property prices, up 56 percent from Rs 93 lakh to Rs 1.45 crore.In this competition, Hyderabad and Bengaluru were not far behind. The average ticket price in Hyderabad increased by 37%, from Rs 84 lakh to Rs 1.15 crore, while the average ticket price in Bengaluru increased by 44%, from Rs 84 lakh to Rs 1.21 crore. Due to their rapid growth, these cities are increasingly popular places to invest in luxury real estate. With only little variations in the average ticket size, Mumbai's market held steady in spite of these rises.The rise in sales of luxury residences heralds a new age in Indian real estate, one in which wealthy people are driving demand for lavish lifestyles in addition to homes. For the rest of us, it appears that the market for luxury homes is booming—if only our finances could keep up!

# Jagan's Rushikonda Building: What A Way To Use It!



In the recent past, the government of Andhra Pradesh has been stressing over the usage of the Rushkinda Buildings that were built by ex CM Jagan Mohan Reddy on a whopping budget of Rs 450 crore. The government, led by the NDA camp is not sure about how to use this super swanky building and how to put the massive investment to good use.On this matter, there is an underlying talk amongst the social media clout that this building must be used as the U.S. Consulate office in AP. With the consulate actively persuing the idea of setting up their office in Vijayawada or Vizag, this Rushikonda building has become a prime choice.The Consulate is a swanky enclosure and needs A-grade infrastructure funded by the government. In that case, the Consulate can happily be established at the Vizag Rushikonda building, which already boasts of world-class infrastructure. This really is a clever and effective way of using the aesthetic building that was constructed under the Jagan regime.If the new AP government can actually put this plan forward, it would mean a mighty deal. Considering the fact that 56% of the Indian students studying abroad are from the Telugu states, this building in Rushikonda would serv e as a perfect harbour for the domestic Telugu student group.

# Get Ahead of the Game: Assembly Election Updates You Can't Miss!



Following the Assembly Elections in Maharashtra and Jharkhand, exit polls have unveiled a tight competition between major political alliances. In Maharashtra, a tug-of-war is observable between the ruling Mahayuati alliance, comprising BJP, Shiv Sena, and NCP, and the opposition Maha Vikas Aghadi (MVA). The polls indicate a varied prediction landscape. Some surveys point towards a majority for the Mahayuati alliance, while others see the balance tilting in favor of the MVA. This mixed forecast underscores the unpredictable nature of political contests in the region.On the other hand, the political scene in Jharkhand appears to lean towards the BJP, according to several exit polls. This suggests a possibly different electoral outcome compared to Maharashtra, highlighting the diverse political dynamics across Indian states.In Maharashtra, the Mahayuati alliance, according to polls by People's Pulse, Chanakya, and Matrix, is projected to secure a significant number of seats, surpassing the majority mark of 145 in the 288-seat assembly. CNN-News18's poll also supports this noti on, placing Mahayuati ahead but with close margins. Contrarily, Lokasahhi Marathi and Dainik Bhaskar's surveys forecast a surge for the MVA, indicating a potential shift in power. The P-Mark poll echoes a tight race, with both alliances neck and neck.

**Detailed Poll Predictions Reveal Electoral Nuances**

Specifically, the People's Pulse poll suggests Mahayuati could win up to 182 seats, leaving the MVA with 97, and others with 9. Chanakya's prediction ranges between 152-160 for Mahayuati and 130-138 for the MVA. The Matrix survey offers a broader outcome span, estimating Mahay uati's win between 150-170 seats. Conversely, Lokasahhi Marathi and Dainik Bhaskar predict a narrower victory margin for Mahayuati, with the MVA trailing closely behind, and a notable increase in seats for others. Moving to Jharkhand, the NDA's performance appears stronger, with predictions favoring it over the INDIA Alliance. The People's Pulse and Matrix polls suggest a comfortable lead for the NDA, while Times Now-JVC and Axis My India present a varied picture, the latter predicting a significant lead for the INDIA Alliance. Dainik Bhaskar's poll forecasts a tight contest, with a slight edge for the NDA.

**Election Context and Alliance Dynamics**

The context of the elections in Maharashtra and Jharkhand adds layers to these predictions. Maharashtra's Mahayuati alliance includes a blend of significant political forces, with BJP holding a substantial number of seats. The opposition MVA encompasses a wide array of parties, including Congress and Shiv Sena (Uddhav), among others. Jharkha nd's electoral battle sees the BJP, with a substantial number of contested seats, pitted against a united opposition alliance, indicating a highly competitive political landscape.Conclusively, the exit polls for the Assembly Elections in Maharashtra and Jharkhand paint a picture of closely contested races. While Maharashtra sees a divergent forecast between a potential Mahayuati majority and a strong opposition challenge, Jharkhand's polls lean towards the BJP. These predictions underscore the complex and dynamic nature of India's political fabric, awaiting the final verdict to reveal the actual electoral outcome.


# Indian billionaire Gautam Adani Charged In US Over Alleged $250mn Bribery



In a significant development from New York, Indian tycoon Gautam Adani, who leads the Adani Group, faces serious allegations from federal prosecutors. The accusations involve engaging in illicit activities such as bribing officials and deceiving investors to amass funds. This case has also implicated Adani's sibling, Sagar Adani, among a total of seven individuals. According to the charges, the Adani Group and its associates dispensed approximately $265 million in illicit payments to Indian government officials. These payments were reportedly made to clinch solar power contracts anticipated to yield a staggering $2 billion in profits over two decades. Furthermore, it's alleged that the conglomerate shared misleading information with both American and international investors to secure capital.A separate legal battle is unfolding as the Securities and Exchange Commission (SEC) has initiated a civil lawsuit against Adani Green Energy. The lawsuit accuses the company of unlawfully obtaining over $175 million from US investors, contravening American securities regulations. The SEC is pushing for a thorough investigation and has advocated for the imposition of fines and operational restrictions against the company. This move underscores the gravity of the allegations and signals a robust regulatory response to the purported infractions.The legal troubles for the Adani Group extend beyond allegations of bribery and misinformation. New York prosecutors have leveled additional charges against Adani Green Energy for illegitimately sourcing over $3 billion through loans and bonds from various lenders and investors. This accusation further complicates the group's legal entanglements and highlights the extensive nature of the alleged financial manipulations.As these serious allegations surface, the Adani Group has remained silent, offering no response to the charges filed in the United States. This absence of commentary from one of India's most prominent business conglomerates adds a layer of intrigue to the ongoing legal saga. The developments represent a significant challenge for the Adani Group, potentially impacting its operations and reputation on the global stage.In conclusion, the charges against Gautam Adani and the Adani Group in the United States paint a complex picture of alleged financial misdeeds ranging from bribery to fraudulent fund-raising activities. As the legal proceedings unfold, the implications for Adani and its associated entities could be far-reaching, affecting their future business prospects and standing in the international community.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM







## సంజయ్ మంజ్రేకర్ బాబా కీ జై.. ఇన్ స్టాలో మహమ్మద్ షమీ పోస్ట్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలంలో ఈసారి మహమ్మద్ షమీపై పెద్ద మొత్తం వెచ్చించేందుకు ఫ్రాంచైజీలు ఇష్టపడవని సంజయ్ మంజ్రేకర్ అన్నారు. షమీ తరచుగా గాయాలపాలవుతుంటాడని, ఇటీవల కూడా గాయంతో ఆటకు దూరమయ్యాడని గుర్తుచేశారు. ప్రస్తుతం కోలుకుని ఫిట్ నెస్ సాధించాడని చెబుతూనే.. అయినప్పటికీ అతడి గాయాల హిస్టరీ చూసి ఫ్రాంచైజీలు పెద్ద మొత్తం వెచ్చించేందుకు ధైర్యం చేయబోవని అన్నారు. ఫలితంగా వేలంలో అతడి ధర తగ్గే అవకాశం ఉందని చెప్పారు.స్టార్ స్పోర్ట్స్ ఛానెల్ లో జరిగిన ఓ చర్చలో మంజ్రేకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. షమీని పెద్ద మొత్తం వెచ్చించి సొంతం చేసుకుంటే ఆ జట్టుకు రిస్క్ ఎక్కువని, గాయం వల్ల అతడు జట్టుకు దూరమైతే ఆ ఫ్రాంచైజీ ఇబ్బంది పడాల్సి వస్తుందని అన్నారు. దీనిపై టీమిండియా బౌలర్ మహమ్మద్ ట్విట్టర్ లో వ్యంగ్యంగా స్పందించాడు. బాబా కీ జై హొ.. అంటూ ఎద్దేవా చేస్తూ, కొంత జ్ఞానాన్ని మీకోసం దాచిపెట్టుకోండి అవసరం పడొచ్చంటూ సెటైర్ వేశాడు. ఎవరికైనా తమ భవిష్యత్తు చెప్పించుకోవాలని ఉంటే దయచేసి బాబా జీని కలవాలంటూ ఇన్ స్టాలో పోస్టు పెట్టాడు.

## పాండ్యా అభిమానులకు షాక్.. ఐపీఎల్‌లో తొలి మ్యాచ్ ఆడకుండా నిషేధం!



ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో మరోమారు అగ్రస్థానాన్ని అలంకరించిన టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను అంతలోనే ఓ బ్యాడ్ న్యూస్ పలకరించింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్ జట్టుకు సారథ్యం వహిస్తున్న పాండ్యా రానున్న ఐపీఎల్ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడకుండా ఐపీఎల్ అతడిపై నిషేధం విధించింది.గత సీజన్‌లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడిన చివరి మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా పాండ్యా ఒక మ్యాచ్ నిషేధానికి గురయ్యాడు. అయితే, ఆ సీజన్‌లో అదే చివరి మ్యాచ్ కావడంతో ఈ సీజన్ తొలి మ్యాచ్‌లోనే దానిని అమలు చేయనున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఐపీఎల్ 2025 సీజన్ తొలి మ్యాచ్ ఆడకుండా పాండ్యాపై నిషేధం విధించారు. ఈ సీజన్‌లో పాండ్యా కొత్త జట్టుతో బరిలోకి దిగినా నిషేధం మాత్రం అమల్లోనే ఉంటుంది. ఐపీఎల్‌లో స్లో ఓవర్ రేట్ నమోదు చేయడం ముంబైకి ఇది మూడోసారి. స్లో ఓవర్ రేట్ కారణంగా కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై ఒక మ్యాచ్ నిషేధం విధించడంతోపాటు రూ. 30 లక్షల జరిమానా విధించింది. అంతేకాదు, ఇంపాక్ట్ ప్లేయర్‌గానూ అతడు బరిలోకి దిగకూడదు. ఇక, ఆ మ్యాచ్‌లోని ఒక్కో ఆటగాడిపై రూ. 12 లక్షలు, లేదంటే మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించింది.

## బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ.. తొలి టెస్టులో తెలుగు కుర్రాడు అరంగేట్రం!

భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య ప్రతిష్ఠాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ రేపటి (శుక్రవారం) నుంచి ప్రారంభం కానుంది. పెర్త్ వేదికగా తొలి టెస్ట్ మ్యాచ్ షురూ కానుంది. ఈ మ్యాచ్ ద్వారా తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి టెస్టు ఫార్మాట్‌లో అరంగేట్రం చేసే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఈ మేరకు భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశాడు.మీడియా ప్రశ్నలకు సమాధానంగా నితీశ్ కుమార్ రెడ్డి టెస్టు అరంగేట్రాన్ని మోర్నీ మోర్కెల్ దాదాపుగా ధ్రువీకరించాడు. మ్యాచ్ జరగనున్న ఆప్టస్ పిచ్ స్పిన్నర్లకు సహకరించే అవకాశం లేకపోవడంతో టీమిండియా తుది జట్టులో ఆల్ రౌండర్ కోటాలో నితీశ్ కుమార్ రెడ్డికి చోటు దక్కవచ్చని మోర్కెల్ అభిప్రాయపడ్డాడు

# రిస్క్ టైమ్ లోనే కమ్ముల 'కుబేర'



శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న పాన్ ఇండియా సినిమా కుబేర విడుదల తేదీపై ఇప్పుడు ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. అసలైతే ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్ లోనే విడుదల చేయాలని అనుకున్నారు. కానీ వివిధ కారణాల వలన వాయిదా వేయాల్సి వచ్చింది. ఈ సినిమా కాంబినేషన్ పైనే మంచి బజ్ ఉంది. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్నా వంటి భారీ తారాగణం ఉన్నారు.బిచ్చగాడి పాత్రలో ధనుష్, కోటీశ్వరుడిగా జిమ్ సర్భా నటిస్తున్న ఈ చిత్రం గ్లింప్స్ వీడియో ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ అందుకుంది. నార్త్, సౌత్ ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా చిత్రాన్ని రూపొందించినట్లు గ్లింప్స్ చూస్తే స్పష్టమవుతోంది. దేవి శ్రీ ప్రసాద్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఇక లేటెస్ట్ టాక్ ప్రకారం ఈ భారీ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నట్లు సమాచారం.త్వరలోనే ఈ డేట్‌పై అధికారిక ప్రకటన రానుంది. అయితే ఫిబ్రవరి నెల అనేది సినిమాలకు అంత మంచి టైమ్ కాదని భావిస్తారు. ఎగ్జామ్స్ సమయం కావడంతో యూత్ ఎక్కువగా చదువుల్లో బిజీగా ఉంటారు. ముఖ్యంగా యూత్ ను టార్గెట్ చేసుకునే సినిమాలకు ఈ టైమ్ అంత అనుకూలంగా ఉండదు. కానీ, కుబేర నిర్మాతలు ఈ రిస్క్ తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఓ వైపు ఓటీటీ కంపెనీల డిమాండ్ మేరకు కూడా రిలీజ్ డేట్స్ ను మార్చాల్సి వస్తోంది. అలాగే ఫిబ్రవరి నెల దాటితే ఆ తరువాత పెద్ద సినిమాలు కాచుకొని ఉన్నాయి. ఇక నిర్మాతల ప్లాన్ ప్రకారం, ఫిబ్రవరి టైమ్ లో ఈ సినిమాను విడుదల చేయాల్సి వస్తోందని ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. అయితే, శేఖర్ కమ్ముల గత చిత్రాలను చూస్తే, ఆయన సినిమాలకు ఫ్యామిలీ ఆడియెన్స్ నుండి మంచి సపోర్ట్ ఉంటుంది.యూత్ మాత్రమే కాదు, ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా కమ్ముల సినిమాలకు క్యూ కడతారు. హ్యాపీ డేస్, అనంద్, ఫిదా వంటి చిత్రాలు థియేటర్లకు విపరీతమైన ఫ్యామిలీ క్రౌడ్‌ను తెచ్చాయి. అందుకే, ఈసారి కూడా కుబేర రిస్కీ టైమ్‌లో విడుదల అయినా మంచి ఫలితం సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ఈ మూవీని సన్ రైజ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై సునీల్ నారంగ్, రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు.శేఖర్ కమ్ముల తొలిసారి డిఫరెంట్ కాన్సెప్ట్ లో ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో ప్రేక్షకులంతా ఈ సినిమాపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఫిబ్రవరి 21 రిస్కీ టైమ్ అయినా, కుబేర కంటెంట్ తో జనాల్ని థియేటర్ కు రప్పించే అవకాశం ఉందని మేకర్స్ నమ్ముతున్నారు. మొత్తానికి, ఫిబ్రవరిలో విడుదల అనేది కుబేర టీమ్ కు ఒక సాహసమే అయినప్పటికీ, కంటెంట్ బాగుంటే కచ్చితంగా ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారని సినీ వర్గాలు విశ్వసిస్తున్నాయి.

## పూరి సిక్స్త్ సెన్స్ గురించి ఇలా!

డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ పూరి మ్యూజింగ్స్ పేరుతో యూట్యూబ్ లో స్పెషల్ విడియోలు రిలీజ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. తాను ఎంపిక చేసుకున్న అంశంపై తనదైన శైలిలో విశ్లేషించడం పూరి ప్రత్యేకత. ఇప్పటికే ఎన్నో అంశాలపై పాడ్ కాస్ట్ నిర్వహించారు. తాజాగా బాడీ విస్పర్ గురించి తన ఛానల్ వేదికగా కొన్ని విషయాలు పంచు కున్నారు. అవేంటో ఆయన మాటల్లోనే.. మనందరి శరీరాల్లో అంతర్లీనంగా అలారమ్ సిస్టమ్ ఉంది.దాన్నే అంతర్ దృష్టి లేదా సిక్స్త్ సెన్స్ అంటాం. ఏదైనా జరగబోయే ముందు బాడీ మనకి వార్నింగ్ ఇస్తుంది. చాలా సార్లు తప్పు జరిగాక మన అంతర్ దృష్టి చెప్పిందే కరెక్ట్ అని ఫీలవుతాం. ఏదైనా ప్రమాదం జరిగే ముందు పొట్ట టైట్ అవుతుంది. దీన్నే గట్ ఫీలింగ్ అంటాం.సెకెండ్ బ్రెయిన్ అని దానికి మరో పేరు. గట్ ఫీలింగ్ కు- మన భావోద్వే గాలకు లింక్ ఉంటుంది. ఏదైనా డేంజర్ అని తెలిసినప్పుడు హార్ట్ రేట్ పెరుగుతుంది. చెమట పడుతుంది. వణికిపోతుంటాం.మన మైండ్ మనకు వార్నింగ్ ఇస్తూనే ఉంటుంది. కానీ మనం పట్టించుకోం. ఇది తప్పు చేయొద్దు అని మెదడు చెబుతున్నా? ఏం కాదు అనుకుని చేసేస్తాం. మన బాడీ విస్పర్ ని కచ్చితంగా వినాలి. ఎప్పుడైనా మనం పెద్దగా పరిచయం లేని వారిని, అపరిచితులను మీట్ అవ్వాల్సి వస్తుంది. వారు ఎక్కడికైనా రమ్మంటే వెళ్లొచ్చు. ఒకవేళ మీరు అక్కడ ఇబ్బందిగా ఫీలైతే ఒక్క క్షణం ఉండొద్దు. జీవితంలో ఓ లక్ష్యం పెట్టుకుని దాని కోసం కష్టపడే వారికి అంతర్ దృష్టి ఎక్కువగా పనిచేస్తుందని విన్నా.ఇది నాలుగు రకాలు 1 ఐసీ, 2 ఐనో, 3. ఐఫీల్, 4 ఐహియర్. మీరు మీ అంతర్ దృష్టిని నమ్మితే ఇంకా మంచి నిర్ణయాలు తీసుకోగలరు. ఆహారం ఎలా ఉంది? తినొచ్చా? అన్న విషయాలను చెప్పేదదే. అడవుల్లో లభించే ఎన్నో ఆకులు మేలు చేస్తాయని అంతర్ దృష్టి వల్లే మనకు తెలుస్తుంది. జంతువులకు ఆయుర్వేదం తెలియదు. వాటికి నచ్చినవి తింటాయి. మనం ఎవరినైనా కలిసినప్పుడు అతడు పాజిటివ్ గా ఉన్నాడా? నెగిటివ్ గా ఉన్నాడా? అన్నది వెంటనే తెలిసిపోతుంది.ఈ స్నేహం ఇక్కడితే ఆపేయ్ అని సిక్స్త్ సెన్స్ చెబుతూనే ఉంటుంది గానీ మనం వినిపించుకోం. మీరు ఇకపై ఏదైనా ఒప్పందానికి సంతకం చేయబోయే ముందు మీ అంతర్ దృష్టిని ఒక్కసారి అడగండి. మీరు ప్రశాంతంగా ఉంటేనే అది పని చేస్తుంది. మీ గట్ ఫీలింగ్ కరెక్ట్ గా లేకపోయినా? మీరు ఇబ్బందిగా ఫీలైనా? బాడీ ఏదో చెప్పేం దుకు ప్రయత్నిస్తుందని అర్థం చేసుకుండి. ధ్యానం చేయడం, డ్రాయింగ్ వేయడం తో అంతర్ దృష్టి పెరుగు తుంది. గుర్తు పెట్టుకోండి. మీ అంతర్ దృష్టి మీకు బెస్ట్ గైడ్ అని అన్నారు.



## ప్రభాస్ తర్వాత అల్లు అర్జున్.. వాళ్లకి నిద్ర పట్టనివ్వట్లేదు..!



బాహుబలి ముందు వరకు తెలుగు సినిమా అంటే కేవలం మహా అంటే సౌత్ ఇండస్ట్రీ వరకే పరిమితం అనుకున్నారు. కానీ ఎప్పుడైతే బాహుబలి వచ్చిందో అప్పటి నుంచి సౌత్ మొత్తమే కాదు పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమా స్టామినా ఏంటో ప్రూవ్ అయ్యింది. రాజమౌళి దర్శకత్వ ప్రతిభ ప్రభాస్ హీరోయిజం ఇవన్నీ బీ టౌన్ ఆడియన్స్ కు కూడా బాగా ఎక్కేశాయి. బాహుబలి చూపించిన మార్గంలోనే కన్నడ నుంచి కె.జి.ఎఫ్ కూడా పాన్ ఇండియా రేంజ్ లో రికార్డులు కొల్లగొట్టింది.ఆ తర్వాత స్టార్ సినిమా అంటే పాన్ ఇండియా అనే లెక్కలు వేసుకున్నారు. ఐతే పుష్ప 1 తో మరో పాన్ ఇండియా సెన్సేషన్ సృష్టించింది. సుకుమార్ డైరెక్షన్ లో తెరకెక్కిన పుష్ప సినిమాలో అల్లు అర్జున్ మాస్ యాటిట్యూడ్ బాలీవుడ్ ఆడియన్స్ కి పిచ్చెక్కించేసింది. అందుకే ఆ సినిమా హిట్ చేయడమే కాదు ఆ సీక్వెల్ మీద కూడా భారీ అంచనాలు ఏర్పరచుకున్నారు. పుష్ప 2 మీద బాలీవుడ్ ఆడియన్స్ ఎంత ఆసక్తిగా ఉన్నారన్నది రీసెంట్ గా పాట్నాలో జరిగిన పుష్ప 2 ట్రైలర్ ఈవెంట్ చూస్తే అర్థమౌతుంది.అంతేకాదు బాహుబలి నుంచి ప్రభాస్ రేంజ్ నేషనల్ లెవెల్ లో అదరగొడుతుండగా నెక్స్ట్ అదే స్థాయిలో అదరగొట్టాలని చూస్తున్నారు మన స్టార్స్. ఈ క్రమంలో అల్లు అర్జున్ నెక్స్ట్ లైన్ లో ఉన్నాడని చెప్పొచ్చు. పుష్ప 1 తోనే పాన్ ఇండియా మొత్తం షేక్ చేసిన అల్లు అర్జున్ పుష్ప 2 తో మరిన్ని సంచలనానికి సిద్ధమయ్యాడు. ఇప్పటికే ప్రభాస్ సినిమాలతోనే బాలీవుడ్ హీరోలకు నిద్ర లేకుండా చేస్తున్న ప్రభాస్ ను చూసే వాళ్లు షేక్ అవుతుంటే ఇప్పుడు అల్లు అర్జున్ ఫాలోయింగ్ చూసి వాళ్లకు నిద్ర పట్టట్లేదు.ఓ పక్క బాలీవుడ్ సినిమాలకు ఆడియన్స్ నుంచి వస్తున్న నెగిటివిటీకి తోడుగా సౌత్ స్టార్స్ ముఖ్యంగా తెలుగు స్టార్స్ మీద బీ టౌన్ ఆడియన్స్ చూపిస్తున్న ఆసక్తితో అక్కడ బడా స్టార్స్ కి సైతం గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. పుష్ప 2 మాస్ విధ్వంసం చూస్తుంటే ఇదే ఇంపాక్ట్ సినిమా వసూళ్ల మీద స్పష్టంగా కనిపించేలా ఉంది. సో ప్రభాస్, అల్లు అర్జున్ ఇద్దరు కూడా బాలీవుడ్ హీరోలకు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పొచ్చు. మరి పుష్ప 2 బజ్ ఐతే అదిరిపోతుండగా సినిమా హిట్ టాక్ వస్తే మాత్రం మరో పాన్ ఇండియా హిట్ బొమ్మగా పుష్ప 2 సరికొత్త రికార్డులను సృష్టించే ఛాన్స్ ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM